# 100 Days Action Plan

## SSC - 2026

## TELUGU






**BOARD OF SECONDARY EDUCATION**

Department of School Education

# ప్రస్తావన

ప్రియమైన విద్యార్థిని, విద్యార్థులారా, తల్లిదండ్రులారా, ఉపాధ్యాయులారా!

విద్యా వ్యవస్థలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ పరీక్షలు కేవలం ఉత్తీర్ణతకు మాత్రమే కాకుండా, మీ భవిష్యత్తు ఉన్నత విద్య, వృత్తి జీవితానికి పునాది వేస్తాయి. ఈ కీలకమైన సమయంలో, విద్యార్థులకు మరింత మెరుగైన మార్గదర్శకత్వం, లక్ష్యంతో కూడిన అభ్యాసాన్ని అందించాలనే సంకల్పంతో బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (BSE) ఈ "100 రోజుల ప్రణాళిక - క్వశ్చన్ బ్యాంక్" ను రూపొందించింది.

ఈ ప్రశ్నల నిధిని కేవలం ప్రశ్నల సంకలనంగా కాకుండా, ప్రతి విద్యార్థి తమ సామర్థ్యస్థాయికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చదువుకోవడానికి వీలుగా ఒక అవగాహన అభ్యాస సాధనంగా రూపొందించాం.

## మార్గదర్శకాలు

ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులందరూ ప్రణాళిక /టైమ్ టేబుల్/పాఠాలు/స్లిప్ టెస్టులు, మోడల్ పేపర్లు మరియు ప్రణాళికలో పేర్కొన్న ఇతర కార్యక్రమాలను ఎలాంటి మార్పు లేకుండా ఖచ్చితంగా పాటించాలి.

1. తేదీ వారీగా/సెషన్ వారీగా తయారు చేసిన షెడ్యూలు, లెవల్-1 (Rising Stars) మరియు లెవల్-2 (Shining Stars) విద్యార్థుల కోసం రూపొందించిన ప్రశ్నల నిధి, 3 మోడల్ పేపర్లు మరియు మోడల్ స్లిప్ టెస్టుల సాఫ్ట్ కాపీలు LEAP యాప్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.
2. ఉపాధ్యాయులు, లెవల్-1 కి సిద్ధం చేసిన ప్రశ్నలు అందరు విద్యార్థులు ముఖ్యముగా C & D గ్రేడ్ విద్యార్థులు నేర్చుకోవడం/అభ్యసించడం జరిగేలా చూడాలి. లెవల్-2కి సిద్ధం చేసిన ప్రశ్నలను A & B గ్రేడ్ విద్యార్థులు అభ్యసించేలా చూడాలి. C & D గ్రేడ్ విద్యార్థులు కూడా లెవల్-1 ప్రశ్నలను అభ్యసించిన తరువాత సామర్థ్యాలను బట్టి లెవెల్ -2 ప్రశ్నలు కూడా అభ్యసించేలా చూడవలెను.
3. అన్ని విషయాలలో ఒక మార్కు ప్రశ్నలు విస్తృతంగా ఇవ్వబడ్డాయి. కాబట్టి మంచి మార్కులు సాధించేందుకు వాటిని కఠినంగా అభ్యసించేలా చూడండి.
4. ప్రతి విషయం(subject)లో 3 మోడల్ పేపర్లు సాధన కోసం ఇవ్వబడ్డాయి. వీటితో పాటు, DGE, AP అధికారిక వెబ్సైట్ bse.ap.gov.in లో ఇవ్వబడిన రెండు మోడల్ పేపర్లు కూడా ఉపాధ్యాయులందరూ విద్యార్థులతో తప్పనిసరిగా సాధన చేయించాలి.
5. ఈ పుస్తకంలోని చివరి పుటల్లో నమూనా స్లిప్ టెస్టులు ఇవ్వబడ్డాయి. విషయాల వారీగా అందరు ఉపాధ్యాయులు వీటిని అనుసరించి, బ్లూప్రింట్లో సూచించిన అధ్యాయాల ప్రాముఖ్యత ప్రకారం ప్రతి స్లిప్ టెస్ట్‌కు 20 మార్కులకు లఘుపరీక్షలు నిర్వహించాలి మరియు వీటిలో సాధించిన మార్కులను LEAP APP లో నమోదు చేయవలెను.

విద్యార్థులు తమకు కేటాయించిన లెవెల్ 1 లేదా లెవెల్ 2 లక్ష్యాలను పూర్తిచేస్తూ, తమ అభ్యాసాన్ని పటిష్టం చేసుకోవాలి.

ఉపాధ్యాయులు ఈ ప్రణాళికను బోధనలో ఒక మార్గదర్శిగా ఉపయోగించుకొని, విద్యార్థులకు వ్యక్తిగత శ్రద్ధ, అవసరమైన చోట పునర్బలనం అందించగలరు.

ఈ క్వశ్చన్ బ్యాంక్ ద్వారా సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని, పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను సాధిస్తారని మేము మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.

శుభాకాంక్షలతో....

**బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్**
**పాఠశాల విద్యాశాఖ**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# INDEX

## TELUGU (FL)


| | |
|---|---|
| Schedules | 1-9 |
| Question Bank | 10-43 |
| Model Papers | 44-59 |
| Slip Tests | 60-62 |

# SCHEDULES

# TELUGU

## SSC 100 DAYS ACTION PLAN (LEVEL - 1)

| S.No. | Date & Day | Session No. | Content to be Dealt | Syllabus for Slip test |
|---|---|---|---|---|
| 1. | 6-12-25<br>శనివారం | 1 | Q.No. 1 : పరిచిత పద్యం - 1 & 2<br>Q.No. 4 : కవి పరిచయం - 1<br>Q.No. 7 : పద్యభాగం వ్యాసప్రశ్న - 1 | |
| 2. | 10-12-25<br>బుధవారం | 4 &<br>Assessment | Q.No. 1 : పరిచిత పద్యం - 3 & 4<br>Q.No. 5 : ప్రక్రియ - 1<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 1<br>Q.No. 12 : ఛందస్సు - 1 & 2 | **స్లిప్ టెస్ట్-1**<br>Q.No. 1 : పరిచిత పద్యం - 1 to 4<br>Q.No. 4 : కవి పరిచయం - 1<br>Q.No. 5 : ప్రక్రియ - 1<br>Q.No. 7 : పద్యభాగం వ్యాసప్రశ్న - 1 |
| 3. | 11-12-25<br>గురువారం | 2 | Q.No. 2 : పరిచిత గద్యం - 1 & 6<br>Q.No. 6 : పాత్ర స్వభావం - 1<br>Q.No. 8 : గద్యభాగ వ్యాసరూప ప్రశ్న - 1<br>Q.No. 29 : కర్తరి - కర్మణి వాక్యాలు-1 నుండి 5 | |
| 4. | 12-12-25<br>శుక్రవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 1, 4, 5, 7 | |
| 5. | 16-12-25<br>మంగళవారం | 1 | Q.No. 1 : పరిచిత పద్యం - 7 & 8<br>Q.No. 7 : పద్యభాగ వ్యాసప్రశ్న - 2<br>Q.No. 13 : అర్థాలు - 01 నుండి 10<br>Q.No. 14 : పర్యాయపదాలు - 01 నుండి 10 | |
| 6. | 19-12-25<br>శుక్రవారం | 4 &<br>Assessment | Q.No. 1 : పరిచిత పద్యం - 9 & 10<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 3<br>Q.No. 11 : అలంకారాలు - 1 నుండి 5<br>Q.No. 18 : జాతీయాలు - 01 నుండి 5<br>Q.No. 28 : సంశ్లిష్ట వాక్యాలు - 01 నుండి 5 | **స్లిప్ టెస్ట్-2**<br>Q.No. 1 : పరిచిత పద్యం - 7 & 10<br>Q.No. 6 : పాత్ర స్వభావం - 1<br>Q.No. 8 : గద్యభాగ వ్యాసరూప ప్రశ్న - 1<br>Q.No. 18 : జాతీయాలు - 01 నుండి 5 |
| 7. | 20-12-25<br>శనివారం<br>(క్లస్టర్) | 3<br>సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 6 : పాత్ర స్వభావం - 2 & 3<br>Q.No. 9 : రామాయణం వ్యాసరూప ప్రశ్న-1<br>Q.No. 13 : అర్థాలు - 11 నుండి 20<br>Q.No. 14 : పర్యాయ పదాలు - 11 నుండి 20 | |
| 8. | 22-12-25<br>సోమవారం | 2 | Q.No. 2 : పరిచిత గద్యం - 2 & 7<br>Q.No. 5 : ప్రక్రియ - 03<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 2<br>Q.No. 18 : జాతీయాలు - 6 నుండి 10 | |
| 9. | 23-12-25<br>మంగళవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 1, 6, 8, 18 | |
| 10. | 26-12-25<br>శుక్రవారం | 1 | Q.No. 4 : కవి పరిచయం - 2<br>Q.No. 7 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 3<br>Q.No. 9 : రామాయణం వ్యాస ప్రశ్న - 05<br>Q.No. 17 (అ) : వ్యుత్పత్త్యర్థాలు - 1 నుండి 5 | |

| S.No. | Date & Day | Session No. | పునశ్చరణ చేయవలసిన అంశాలు | Syllabus for Slip test |
|---|---|---|---|---|
| 11. | 30-12-25<br>మంగళవారం | 4 &<br>Assessment | Q.No. 7 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 12<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 06<br>Q.No. 26 : వ్యతిరేకార్థక వాక్యాలు - 1 నుండి 16 | **స్లిప్ టెస్ట్-3**<br>Q.No. 4 : కవి పరిచయం - 2<br>Q.No. 5 : ప్రక్రియ - 03<br>Q.No. 6 : పాత్ర స్వభావం - 2 & 3<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 2 |
| 12. | 31-12-25<br>బుధవారం | 2 | Q.No. 4 : కవి పరిచయం - 5<br>Q.No. 7 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 06<br>Q.No. 11 : అలంకారాలు - 11 నుండి 15 | |
| 13. | 01-1-26<br>గురువారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 4, 5, 6, 8 | |
| 14. | 02-01-26<br>శుక్రవారం | 3 | Q.No. 06 : పాత్ర స్వభావం - 14 & 15<br>Q.No. 09 : రామాయణం వ్యాస ప్రశ్న - 11<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 21 | |
| 15. | 03-01-26<br>శనివారం | 1 | Q.No. 2 : పరిచిత గద్యం - 5<br>Q.No. 5 : ప్రక్రియ - 02<br>★ యుద్ధ విజేత & సూక్తి సుధ పాఠ్యాంశాలలోని వ్యాకరణాంశాలు | |
| 16. | 04-01-26<br>ఆదివారం | 2<br>11.05 AM-<br>1 PM | Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 05<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 04<br>★ యుద్ధ విజేత & సూక్తి సుధ పాఠ్యాంశాలలోని పదజాలం | |
| 17. | 05-01-26<br>సోమవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>FA-3 సిలబస్ రివిజన్ | |
| 18. | 10-01-26<br>శనివారం | 2<br>సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 2 : పరిచిత గద్యం - 03 & 08<br>Q.No. 8 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 05<br>Q.No. 18 : జాతీయాలు - 11 నుండి 17<br>Q.No. 30 : ప్రత్యక్ష-పరోక్ష కథనాలు - 1 నుండి 8 | |
| 19. | 16-01-26<br>శుక్రవారం | 3 సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 13<br>Q.No. 20 : సంధులు - 1 నుండి 10<br>Q.No. 31 : ఏ రకమైన వాక్యం - 1 నుండి 6 | |
| 20. | 17-01-26<br>శనివారం | 3 సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 4 : కవి పరిచయం - 03<br>Q.No. 7 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 04<br>Q.No. 17 (ఆ) వ్యుత్పత్త్యర్థాలు - 1 నుండి 5 | |
| 21. | 18-01-26<br>ఆదివారం | 2 సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 09 : రామాయణం వ్యాస ప్రశ్న - 04<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 04<br>Q.No. 23 & 24 : సమాసాలు-ద్వంద్వ&ద్విగు | |
| 22. | 20-01-26<br>మంగళవారం | 4 &<br>Assessment | Q.No. 2 : పరిచిత గద్యం - 04 & 09<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 03<br>Q.No. 11 : అలంకారాలు - 06 నుండి 10<br>Q.No. 3 : రామాయణ కాండలు - 01 నుండి 06 | **స్లిప్ టెస్ట్-4**<br>Q.No. 4 : కవి పరిచయం - 3<br>Q.No. 2 : పరిచిత గద్యం - 3, 4, 8, 9<br>Q.No. 7 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 4, 6<br>Q.No. 31 : ఏ రకమైన వాక్యం - 1 to 6 |

| S.No. | Date & Day | Session No. | పునశ్చరణ చేయవలసిన అంశాలు | Syllabus for Slip test |
|---|---|---|---|---|
| 23. | 21-01-26<br>బుధవారం | 2 | Q.No. 09 : రామాయణం వ్యాసరూప ప్రశ్న - 02<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 16<br>Q.No. 13 : అర్థాలు - 21 నుండి 30<br>Q.No. 14 : పర్యాయ పదాలు - 21 నుండి 30 | |
| 24. | 22-01-26<br>గురువారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 2, 4, 7, 31 | |
| 25. | 23-01-26<br>శుక్రవారం | 3 | Q.No. 01 : పరిచిత పద్యం - 12 & 13<br>Q.No. 04 : కవి పరిచయం - 04<br>Q.No. 07 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 05<br>Q.No. 16(అ) : నానార్థాలు - 1 నుండి 5 | |
| 26. | 24-01-26<br>శనివారం | సెల్ఫ్ స్టడీ @ హోమ్ | Q.No. 3 : రామాయణం సంఘటనలు, Q.No.7 పాత్ర స్వభావం<br>Q.No. 09 : రామాయణ వ్యాస ప్రశ్న | |
| 27. | 28-01-26<br>బుధవారం | 1 | Q.No. 01 : పరిచిత పద్యం - 14 & 15<br>Q.No. 03 : రామాయణ కాండలు-7 నుండి 9<br>Q.No. 07 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 11<br>Q.No. 09 : రామాయణం వ్యాస ప్రశ్న - 03 | |
| 28. | 31-01-26<br>శనివారం | 4 & Assessment | Q.No. 10 : సృజనాత్మకత ప్రశ్న - 18<br>Q.No. 12 : ఛందస్సు - 03 నుండి 04<br>Q.No. 15 : ప్రకృతి–వికృతులు-21 నుండి 40 | **స్లిప్ టెస్ట్–5 :** Q.No. 4 : కవి పరిచయం-4<br>Q.No. 7 : రామాయణం వ్యాస ప్రశ్న- 2 & 3<br>Q.No. 9 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 5 & 11<br>Q.No. 12 : ఛందస్సు - 3 to 4 |
| 29. | 02-02-26<br>సోమవారం | 2 | Q.No. 05 : ప్రక్రియ & నేపథ్యం - 04<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 06<br>Q.No. 16(ఆ) నానార్థాలు - 1 నుండి 10<br>Q.No. 22 : సంధులు - 01 నుండి 20 | |
| 30. | 03-02-26<br>మంగళవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 4, 7, 9, 12 | |
| 31. | 04-02-26<br>బుధవారం | 3 | Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 20<br>Q.No. 19 : జాతీయాలు - 01 నుండి 05<br>Q.No. 21 : సంధులు - 1 నుండి 20<br>Q.No. 23 & 24 : సమాసాలు - 04 నుండి 06 | |
| 32. | 05-02-26<br>గురువారం | 1 | Q.No. 03 : రామాయణం కాండలు - 10 నుండి 12<br>Q.No. 09 : రామాయణం వ్యాసప్రశ్నలు- 06 & 10<br>Q.No. 19 : జాతీయాలు - 06 నుండి 11<br>Q.No. 27 : క్రియా రూపాలు - 01 నుండి 14<br>Q.No. 32 : ఏ రకమైన వాక్యం - 1 నుండి 5<br>Q.No. 33 : ఏ రకమైన వాక్యం - 1 నుండి 14 | |

| S.No. | Date & Day | Session No. | పునశ్చరణ చేయవలసిన అంశాలు | Syllabus for Slip test |
|---|---|---|---|---|
| 33. | 08-02-26<br>ఆదివారం | 2 (11.05 AM - 1 PM) | ప్రీ ఫైనల్ పరీక్షకు సన్నద్ధత | ప్రీ ఫైనల్ పరీక్ష |
| 34. | 9-02-26<br>సోమవారం | Remedial | Pre-Final పరీక్ష పూర్తి సిలబస్ | Pre-Final పరీక్షల నిర్వహణ |
| 35. | 17-02-26<br>మంగళవారం | 4 & Assessment | Q.No. 1 : పరిచిత పద్యం - 1 నుండి 4 వరకు, 7 నుండి 10 వరకు<br>Q.No. 4 : కవి పరిచయాలు : 1 నుండి 5 వరకు<br>Q.No. 11 : అలంకారాలు - 1 నుండి 10 వరకు<br>Q.No. 12 : ఛందస్సు - 1 నుండి 4 వరకు | **స్లిప్ టెస్ట్-6 :**<br>Q.No. 1 : పరిచిత పద్యం-1 to 4, 7 to 10<br>Q.No. 4 : కవి పరిచయాలు - 1 to 5<br>Q.No. 11: అలంకారాలు - 1 to 10<br>Q.No. 12 : ఛందస్సు - 1 to 4 |
| 36. | 18-02-26<br>బుధవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 1, 4, 11, 12 | |
| 37. | 20-02-26<br>శుక్రవారం | 4 & Assessment | Q.No. 2 : పరిచిత గద్యం - 1 నుండి 4 వరకు,<br>Q.No. 5 : ప్రక్రియలు/నేపథ్యం-1 నుండి 4 వరకు<br>Q.No. 08 : గద్యభాగ వ్యాసరూప ప్రశ్నలు : 1 నుండి 4 వరకు | **స్లిప్ టెస్ట్-7 :**<br>Q.No. 2 : పరిచిత గద్యం - 1 to 4<br>Q.No. 5 : ప్రక్రియలు/నేపథ్యం-1 to 4<br>Q.No. 08 : గద్యభాగ వ్యాసరూప ప్రశ్నలు: 1 to 4 |
| 38. | 21-02-26<br>శనివారం<br>(క్లస్టర్) | 4<br>సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 2 & 6<br>Q.No. 15(అ) : ప్రకృతి–వికృతి - 1 నుండి 10 | |
| 39. | 23-02-26<br>సోమవారం | 2 | Q.No. 3 : రామాయణంలోని కాండలు - 1 నుండి 7 వరకు<br>Q.No. 6 : పాత్ర స్వభావాలు - 1 నుండి 9 వరకు | |
| 40. | 24-02-26<br>మంగళవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 2 5, 8 | |
| 41. | 25-02-26<br>బుధవారం | 3 | Q.No. 7 : పద్యభాగ వ్యాసరూప ప్రశ్నలు - 1, 3 & 4 | |
| 42. | 26-02-26<br>గురువారం | 1 | Q.No. 9 : రామాయణం వ్యాసరూప ప్రశ్నలు - 1, 3, & 5 | |
| 43. | 01-03-26<br>ఆదివారం | 2(11.05 AM - 1 PM) | గ్రాండ్ టెస్ట్ కొరకు అన్నీ అంశాలు పునశ్చరణ | గ్రాండ్ టెస్ట్ |
| 44. | 02-03-26<br>సోమవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>పూర్తి సిలబస్ | |
| 45. | 10-03-26<br>మంగళవారం | 4 & Assessment | Q.No. 10 : సృజనాత్మక ప్రశ్నలు - 1, 3 & 4 | **స్లిప్ టెస్ట్-8** : Q.No. 9 : రామాయణం వ్యాసరూప ప్రశ్నలు - 1, 3, & 5<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్నలు-1, 3 & 4<br>Q.No. 6 : పాత్ర స్వభావాలు-1 to 9<br>Q.No. 3 : రామాయణంలోని కాండలు-1 to 6 |
| 46. | 11-03-26<br>బుధవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 3, 6, 9, 10 | |
| 47. | 15-03-26<br>ఆదివారం | 1 & 2<br>(9 AM -1 PM | SSC-MARCH 2026 PUBLIC EXAM కొరకు పూర్తి స్థాయి సన్నద్ధత | |

# TELUGU

## SSC 100 DAYS ACTION PLAN (LEVEL - 2)

| S.No. | Date & Day | Session No. | పునశ్చరణ చేయవలసిన అంశాలు | Syllabus for Slip test |
|---|---|---|---|---|
| 1. | 6-12-25<br>శనివారం | 1 | Q.No. 1 : పరిచిత పద్యం - 1, 2 & 3<br>Q.No. 4 : కవి పరిచయం - 1<br>Q.No. 7 : పద్యభాగం వ్యాసప్రశ్న - 1 & 7<br>Q.No. 25 : ఆధునిక వచనం - 1 నుండి 5 | |
| 2. | 10-12-25<br>బుధవారం | 4 &<br>Assessment | Q.No. 1 : పరిచిత పద్యం - 4, 5 & 6<br>Q.No. 5 : ప్రక్రియ - 1<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 1<br>Q.No. 12 : ఛందస్సు - 1 & 2 | **స్లిప్ టెస్ట్–1**<br>Q.No. 1 : పరిచిత పద్యం - 1 to 4<br>Q.No. 4 : కవి పరిచయం - 1<br>Q.No. 5 : ప్రక్రియ - 1<br>Q.No. 7 : పద్యభాగం వ్యాసప్రశ్న - 1 |
| 3. | 11-12-25<br>గురువారం | 2 | Q.No. 2 : పరిచిత గద్యం - 1 & 6<br>Q.No. 6 : పాత్ర స్వభావం - 1, 2 & 3<br>Q.No. 8 : గద్యభాగ వ్యాసరూప ప్రశ్న - 1&9<br>Q.No. 29 : కర్తరి – కర్మణి వాక్యాలు–1 నుండి 5 | |
| 4. | 12-12-25<br>శుక్రవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 1, 4, 5, 7 | |
| 5. | 16-12-25<br>మంగళవారం | 1 | Q.No. 1 : పరిచిత పద్యం - 7, 8 & 9<br>Q.No. 7 : పద్యభాగ వ్యాసప్రశ్న - 2, 8<br>Q.No. 13 : అర్థాలు - 01 నుండి 10<br>Q.No. 14 : పర్యాయపదాలు - 01 నుండి 10 | |
| 6. | 19-12-25<br>శుక్రవారం | 4 &<br>Assessment | Q.No. 1 : పరిచిత పద్యం - 10, 11<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 12<br>Q.No. 11 : అలంకారాలు - 1 నుండి 10<br>Q.No. 18 : జాతీయాలు - 01 నుండి 5<br>Q.No. 28 : సంశ్లిష్ట వాక్యాలు - 01 నుండి 5 | **స్లిప్ టెస్ట్-2**<br>Q.No. 1 : పరిచిత పద్యం - 7 & 11<br>Q.No. 6 : పాత్ర స్వభావం - 1 to 3<br>Q.No. 8 : గద్యభాగ వ్యాసరూప ప్రశ్న-1 & 9<br>Q.No. 11 : అలంకారాలు - 01 to 10<br>Q.No. 18 : జాతీయాలు - 01 to 5<br>Q.No. 29 : కర్తరి/కర్మణి వాక్యాలు- 01 to 5 |
| 7. | 20-12-25<br>శనివారం<br>(క్లస్టర్) | 3<br>సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 16 : పాత్ర స్వభావం - 4, 5 & 6<br>Q.No. 09 : రామాయణం వ్యాసరూప ప్రశ్న-1 & 4<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 2<br>Q.No. 13 : అర్థాలు - 11 నుండి 20<br>Q.No. 14 : పర్యాయ పదాలు - 11 నుండి 20 | |
| 8. | 22-12-25<br>సోమవారం | 2 | Q.No. 2 : పరిచిత గద్యం - 2 & 7<br>Q.No. 5 : ప్రక్రియ - 03<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 2 & 10<br>Q.No. 15(అ) : ప్రకృతి–వికృతి - 1 నుండి 10<br>Q.No. 18 : జాతీయాలు - 6 నుండి 10 | |
| 9. | 23-12-25<br>మంగళవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 1, 6, 8, 11, 18, 29 | |
| 10. | 26-12-25<br>శుక్రవారం | 1 | Q.No. 4 : కవి పరిచయం - 2<br>Q.No. 7 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 3 & 9<br>Q.No. 17 (అ) : వ్యుత్పత్త్యర్థాలు - 1 నుండి 10 | |

| S.No. | Date & Day | Session No. | పునశ్చరణ చేయవలసిన అంశాలు | Syllabus for Slip test |
|---|---|---|---|---|
| 11. | 30-12-25<br>మంగళవారం | 4 &<br>Assessment | Q.No. 7 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 14<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 6 & 7<br>Q.No. 26 : వ్యతిరేకార్థక వాక్యాలు - 1 నుండి 16 | **స్లిప్ టెస్ట్-3 :** Q.No. 4 : కవి పరిచయం - 2, 5<br>Q.No. 6 : పాత్ర స్వభావాలు - 4 & 6<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న- 2 & 10<br>Q.No. 15 : ప్రకృతి-వికృతి- 1 to 10<br>Q.No. 18 : జాతీయాలు - 6 to 10<br>Q.No. 26 : వ్యతిరేకార్థక వాక్యాలు - 1 to 16 |
| 12. | 31-12-25<br>బుధవారం | 2 | Q.No. 4 : కవి పరిచయం - 5<br>Q.No. 7 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 06 & 12<br>Q.No. 11 : అలంకారాలు - 11 నుండి 15 | |
| 13. | 01-01-26<br>గురువారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 4, 6, 8, 15, 18, 26 | |
| 14. | 02-01-26<br>శుక్రవారం | 3 | Q.No. 06 : పాత్ర స్వభావాలు - 14 నుండి 16<br>Q.No. 09 : రామాయణం వ్యాస ప్రశ్న - 11<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్నలు - 21 & 22 | |
| 15. | 03-01-26<br>శనివారం | 1 | Q.No. 2 : పరిచిత గద్యం - 05 & 10<br>Q.No. 5 : ప్రక్రియ - 02<br>★ యుద్ధ విజేత & సూక్తి సుధ పాఠ్యాంశాలలోని వ్యాకరణాంశాలు | |
| 16. | 04-01-26<br>ఆదివారం | 2<br>(11.05 AM - 1 PM | Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 05<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 04 & 14<br>★ యుద్ధ విజేత & సూక్తి సుధ పాఠ్యాంశాలలోని పదజాలం | |
| 17. | 05-01-26<br>సోమవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>FA-3 సిలబస్ రివిజన్ | |
| 18. | 10-01-26<br>శనివారం | 2<br>సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 2 : పరిచిత గద్యం - 03 & 08<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 05 & 11<br>Q.No. 18 : జాతీయాలు - 11 నుండి 17<br>Q.No. 30 : ప్రత్యక్ష-పరోక్ష కథనాలు - 01 నుండి 08 | |
| 19. | 16-01-26<br>శుక్రవారం | 3<br>సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 13 & 14<br>Q.No. 20 : సంధులు - 1 నుండి 20<br>Q.No. 31 : ఏ రకమైన వాక్యం - 1 నుండి 6 | |
| 20. | 17-01-26<br>శనివారం | 3<br>సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 4 : కవి పరిచయం - 03<br>Q.No. 7 : పద్యభాగ వ్యాస ప్రశ్నలు- 04 & 10<br>Q.No. 17 (ఆ) వ్యుత్పత్త్యర్థాలు - 1 నుండి 10 | |
| 21. | 18-01-26<br>ఆదివారం | 2 సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 09 : రామాయణం వ్యాస ప్రశ్న - 04 & 05<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 03 & 15<br>Q.No. 23 & 24 : సమాసాలు-ద్వంద్వ&ద్విగు విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం | |
| 22. | 20-01-26<br>మంగళవారం | 4 &<br>Assessment | Q.No. 2 : పరిచిత గద్యం - 04 & 09<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 03 & 07<br>Q.No. 11 : అలంకారాలు - 16 నుండి 25 | **స్లిప్ టెస్ట్-4 :** Q.No. 4 : కవి పరిచయం - 3<br>Q.No. 8 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 3, 5, 7, 11<br>Q.No. 9 : రామాయణం వ్యాస ప్రశ్న- 4 &5<br>Q.No. 18 : జాతీయాలు - 11 to 17<br>Q.No. 20 : సంధులు - 1 to 20<br>Q.No. 30 : ప్రత్యక్ష-పరోక్ష కథనాలు- 1 to 8 |

| S.No. | Date & Day | Session No. | పునశ్చరణ చేయవలసిన అంశాలు | Syllabus for Slip test |
|---|---|---|---|---|
| 23. | 21-01-26 బుధవారం | 2 | Q.No. 09 : రామాయణం వ్యాసరూప ప్రశ్న - 02<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్నలు - 16 & 17<br>Q.No. 13 : అర్థాలు - 21 నుండి 40<br>Q.No. 14 : పర్యాయ పదాలు - 21 నుండి 40 | |
| 24. | 22-01-26 గురువారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 4, 8, 9, 18, 20, 30 | |
| 25. | 23-01-26 శుక్రవారం | 3 | Q.No. 01 : పరిచిత పద్యం - 12 నుండి 15<br>Q.No. 04 : కవి పరిచయం - 04<br>Q.No. 07 : పద్యభాగ వ్యాస ప్రశ్న - 05<br>Q.No. 16(అ) : నానార్థాలు - 1 నుండి 10 | |
| 26. | 24-01-26 శనివారం | సెల్ఫ్ స్టడీ @ హోమ్ | Q.No. 3 : రామాయణం సంఘటనలు, Q.No.7 పాత్ర స్వభావం<br>Q.No. 09 : రామాయణ వ్యాస ప్రశ్న | |
| 27. | 28-01-26 బుధవారం | 1 | Q.No. 01 : పరిచిత పద్యం - 16 నుండి 21<br>Q.No. 03 : రామాయణ కాండలు-07 నుండి 9<br>Q.No. 06 : రామాయణం పాత్ర స్వభావాలు- 10 నుండి 13<br>Q.No. 07 : పద్యభాగ వ్యాస ప్రశ్నలు - 11 & 16 | |
| 28. | 31-01-26 శనివారం | 4 & Assessment | Q.No. 03 : రామాయణ కాండలు - 01 నుండి 06<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్నలు - 18 & 19<br>Q.No. 12 : ఛందస్సు - 05 నుండి 12<br>Q.No. 15 : ప్రకృతి–వికృతులు-21 నుండి 49 | **స్లిప్ టెస్ట్–5 :** Q.No. 4 : కవి పరిచయం-4<br>Q.No. 10 : రామాయణం వ్యాస ప్రశ్న- 2 & 3<br>Q.No. 03 : రామాయణ కాండలు - 1 to 9<br>Q.No. 16 నానారాలు- 1 to 10<br>Q.No. 17 : వ్యుత్పత్త్యరాలు- 1 to 10<br>Q.No. 22 : సంధులు-1 to 33 |
| 29. | 02-02-26 సోమవారం | 2 | Q.No. 05 : ప్రక్రియ & నేపథ్యం - 04<br>Q.No. 08 : గద్యభాగ వ్యాస ప్రశ్న - 06 & 12<br>Q.No. 16(ఆ) నానార్థాలు - 1 నుండి 20<br>Q.No. 17 : వ్యుత్పత్త్యర్థాలలో మరికొన్ని పదాలు - 1 నుండి 13<br>Q.No. 22 : సంధులు - 01 నుండి 30 | |
| 30. | 03-02-26 మంగళవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 3, 4, 10, 16, 17, 22 | |
| 31. | 04-02-26 బుధవారం | 3 | Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 20 & 24<br>Q.No. 19 : జాతీయాలు - 01 నుండి 05<br>Q.No. 21 : సంధులు - 1 నుండి 55<br>Q.No. 23 & 24 : సమాసాలు - 04 నుండి 10 | |
| 32. | 05-02-26 గురువారం | 1 | Q.No. 03 : రామాయణం కాండలు - 10 నుండి 12<br>Q.No. 09 : రామాయణం వ్యాసప్రశ్నలు- 06, 07 & 10<br>Q.No. 19 : జాతీయాలు - 06 నుండి 11<br>Q.No. 27 : క్రియా రూపాలు - 01 నుండి 14<br>Q.No. 32 : ఏ రకమైన వాక్యం - 1 నుండి 5<br>Q.No. 33 : ఏ రకమైన వాక్యం - 1 నుండి 14 | |
| 33. | 08-02-26 ఆదివారం | 2 (11.05 AM - 1 PM | ప్రీ ఫైనల్ పరీక్షకు సన్నద్ధత | ప్రీ ఫైనల్ పరీక్ష |
| 34. | 9-02-26 సోమవారం | Remedial | Pre-Final పరీక్ష పూర్తి సిలబస్ | Pre-Final పరీక్షల నిర్వహణ |
| 35. | 17-02-26 మంగళవారం | 4 & Assessment | Q.No. 1 : పరిచిత పద్యం - Q.B లోని మొత్తం పద్యాలు పునఃశ్చరణ | |

| S.No. | Date & Day | Session No. | పునశ్చరణ చేయవలసిన అంశాలు | Syllabus for Slip test |
|---|---|---|---|---|
| | | | Q.No. 04 : కవి పరిచయాలు : 1 నుండి 5 వరకు<br>Q.No. 11 : అలంకారాలు - Q.B లోని మొత్తం అలంకారాలు పునఃశ్చరణ<br>Q.No. 12 : ఛందస్సు మొత్తం పునఃశ్చరణ<br>Q.No. 25, 26, 27 మొత్తం అంశాలు పునఃశ్చరణ | స్లిప్ టెస్ట్-6 :<br>Q.No. 1 : పరిచిత పద్యం-1 to 15<br>Q.No. 4 : కవి పరిచయాలు - 1 to 5<br>Q.No. 11: అలంకారాలు - 1 to 10<br>Q.No. 12 : ఛందస్సు - 1 to 4<br>Q.No. 25, 26, 27 |
| 36. | 18-02-26<br>బుధవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 1, 4, 11, 12, 25, 26, 27 | |
| 37. | 20-02-26<br>శుక్రవారం | 4 &<br>Assessment | Q.No. 2 : పరిచిత గద్యం- Q.B లోని మొత్తం పునఃశ్చరణ<br>Q.No. 5 : ప్రక్రియలు/నేపథ్యం-1 నుండి 4 వరకు<br>Q.No. 08 : గద్యభాగ వ్యాసరూప ప్రశ్నలు మొత్తం పునఃశ్చరణ<br>Q.No. 28 నుండి 33 వరకు మొత్తం అంశాలు పునఃశ్చరణ | స్లిప్ టెస్ట్-7 :<br>Q.No. 2 : పరిచిత గద్యం - 1 to 4<br>Q.No. 5 : ప్రక్రియలు/నేపథ్యం-1 to 4<br>Q.No. 08 : గద్యభాగ వ్యాసరూప ప్రశ్నలు: 1 to 4<br>Q.No. 28 to 33 |
| 38. | 21-02-26<br>శనివారం<br>(క్లస్టర్) | 4<br>సెల్ఫ్ స్టడీ<br>@ హోమ్ | Q.No. 6 : పాత్ర స్వభావాలు - 7 నుండి 9<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్న - 4 & 8<br>Q.No. 15(అ) : ప్రకృతి-వికృతి - 1 నుండి 10 | |
| 39. | 23-02-26<br>సోమవారం | 2 | Q.No. 3 : రామాయణంలోని కాండలు : మొత్తం పునఃశ్చరణ<br>Q.No. 6 : పాత్ర స్వభావాలు : మొత్తం పునఃశ్చరణ<br>Q.No. 18 & 19 : జాతీయాలు : మొత్తం పునఃశ్చరణ | |
| 40. | 24-02-26<br>మంగళవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 2, 5, 8, 28, 29, 30, 31, 32, 33 | |
| 41. | 25-02-26<br>బుధవారం | 3 | Q.No. 7 : పద్యభాగ వ్యాసరూప ప్రశ్నలు మొత్తం పునశ్చరణ<br>Q.No. 13 & 14 : అర్థాలు, పర్యాయపదాలు మొత్తం పునఃశ్చరణ | |
| 42. | 26-02-26<br>గురువారం | 1 | Q.No. 9 : రామాయణం వ్యాసరూప ప్రశ్నలు మొత్తం పునఃశ్చరణ<br>Q.No. 20 నుండి 24 వరకు – సంధులు, సమాసాలు, మొత్తం పునఃశ్చరణ | |
| 43. | 01-03-26<br>ఆదివారం | 2 (11.05 AM - 1 PM | గ్రాండ్ టెస్ట్ కొరకు అన్ని అంశాలు పునఃశ్చరణ | గ్రాండ్ టెస్ట్ |
| 44. | 02-03-26<br>సోమవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>పూర్తి సిలబస్ | |
| 45. | 10-03-26<br>మంగళవారం | 4 | Q.No. 10 : సృజనాత్మక ప్రశ్నలు మొత్తం పునఃశ్చరణ<br>Q.No. 15 నుండి 17 వరకు-ప్రకృతి-వికృతులు నానార్థాలు, వ్యుత్పత్త్యర్థాలు వరకు మొత్తం పునఃశ్చరణ | స్లిప్ టెస్ట్-8 :<br>Q.No. 10 : సృజనాత్మక ప్రశ్నలు<br>Q.No. 15, 16, 17 |
| 46. | 11-03-26<br>బుధవారం | Remedial | లోప నివారణ బోధన (రెమిడియల్)<br>Q.No. 10, 15, 16, 17 | |
| 47. | 15-03-26<br>ఆదివారం | 1 & 2 (9 AM - 1 PM | SSC-MARCH2026 PUBLIC EXAM కొరకు పూర్తి స్థాయి సన్నద్ధత | |

**Note :**

| | | |
|---|---|---|
| Remedial Session | : | 8 AM to 9 AM |
| Session-1 | : | 9.15 AM to 10.40 AM |
| Session-2 | : | 10.55 AM to 12.15 PM |
| Session-3 | : | 1.05 PM to 2.30 PM |
| Session-4 | : | 2.40 PM to 4.00 PM |
| Assessment | : | 4.00 PM to 5.00 PM |
| Cluster Meeting | : | Self Study @ Home (Afternoon) |

# QUESTION BANK

# TELUGU - QUESTION BANK
# SSC 100 DAYS ACTION PLAN

## ప్రశ్న 1 - పరిచిత పద్యం

**పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 M**

## ప్రత్యక్ష దైవాలు

### LEVEL-1 : RISING STAR

1. జనని జనకుడు సద్గురుండ నలుఁ దాత్మఁ
దనఁగ నియ్యేవురును నే గృహస్థుచేత
సుగతివాంఛఁ బ్రసాదితు లగుదు రట్టి
వాఁడ సూవె ధర్మాత్ముండు వసుధమీఁద.
అ) గృహస్థు ఎవరిని పూజించాలి ?
ఆ) ధర్మాత్ముడు అని ఎవరిని అంటారు ?
ఇ) పై పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారు చేయండి.

2. నాదైన భాగ్యవశమునఁ
గాదే నీతోడి చెలిమి గలిగెం, బరమా
హ్లాదమనస్కుఁడ నైతి, శు
భోదయముల కెల్ల నింక యుక్తుఁడ నైతిన్
అ) ఎవరితో స్నేహం కలగడం తనకు అదృష్టం అని కౌశికుడు అన్నాడు ?
ఆ) ఎవరి మనస్సు సంతోషంతో నిండింది ?
ఇ) కౌశికుడు దేనికి యుక్తుడు అయ్యాడు ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

3. నీక వగచి వగచి నిర్భిన్నహృదయులై
విగతచక్షులైరి వినవె ? వార
లరిగి యింక నైన నమ్ముదుసల్ల యు
దగ్రశోకవహ్ని నార్పవయ్య!
అ) విగత చక్షువులు అయినవారు ఎవరు ?
ఆ) ధర్మవ్యాధుడు దేనిని ఆర్పమంటున్నాడు ?
ఇ) ధర్మవ్యాధుని తల్లిదండ్రులు ఎందుకు గుడ్డివారు అయ్యారు ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**4.** **ఏ నిమ్మెయి నుత్తమ వి**

**జ్ఞానోన్నతి వడయుటకు నిజం బగు మూలం**

**బైనది గలదొక ధర్మము**

**భూనుత ! యది నీకు దృష్టముగ నెఱిఁగింతున్.**

అ) విజ్ఞానోన్నతికి మూలమైనది ఏది ?

ఆ) ధర్మవ్యాధుడు ధర్మాన్ని ఎలా తెలియచేస్తాను అన్నాడు ?

ఇ) ధర్మవ్యాధుడు 'భూనుత' అని ఎవరిని సంబోధించాడు ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**LEVEL-2 : SHINING STAR**

**5.** **ఇది యట్టిద నీ చెప్పిన**

**సదమలహితవాక్యభంగి సకలము వింటిన్;**

**వదలక యిమ్మెయిన చరిం**

**చెద గురుజనములకుఁ బ్రీతిఁ జేసెద ననఘా !**

అ) కౌశికుడు ఎటువంటి వాక్యములు విన్నానన్నాడు ?

ఆ) కౌశికుడు ఎవరికి ప్రీతి కలిగిస్తాను అని అన్నాడు ?

ఇ) హితవాక్యములు ఎటువంటివి ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**6.** **నీయధ్యయనమ్మును సుకృ**

**తాయాసము నిష్ఫలంబులై చను గురుసే**

**వాయుక్తి లేక తక్కినఁ**

**జేయుము నాపలుకు, మేలు సేకుఱు నీకున్.**

అ) గురుసేవ లేకపోతే ఏవి నిష్ఫలం అవుతాయి ?

ఆ) పై పద్యం ఎవరు ఎవరితో అన్నారు ?

ఇ) కౌశికుడికి మేలు కలిగించే మాటలు ఎవరు పలికారు ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

# శతక మాధుర్యం

## LEVEL-1 : RISING STAR

7. సత్య శీల ధర్మ సంస్థాపనార్థమై
యుగయుగాల పుట్టువొందు చంద్రు
సహజ శక్తి గలుగు సంస్కారు లిలలోన
కాళికాంబ ! హంస ! కాళికాంబ

అ) సంస్కారులు ఎందుకు జన్మిస్తారు ?
ఆ) సహజశక్తి కలిగినవారు ఎవరు ?
ఇ) సంస్కారులు ఇలలో ఎప్పుడు పుడుతుంటారు ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారు చేయండి.

8. మాతృభాషయందు మాతృదేశమునందు
మమత లేనివాఁడు మనుజుఁడగునె ?
తగని మమతయుండు మృగ పక్షిజాతికిఁ
గూడఁ దెలియలేవె కుప్పుసామి !

అ) ఎవరు మానవులు అనడానికి తగరు ?
ఆ) దేని మీద మమత కలిగి ఉండాలి ?
ఇ) మృగ, పక్షి జాతికి కూడా దేని మీద మమత ఉంటుంది ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

9. భూమిలోనబుట్టు భూసారమెల్లను
తనువులోన బుట్టు తత్త్వమెల్ల
శ్రమములోన బుట్టు సర్వంబు తానేను
విశ్వదాభిరామ ! వినురవేమ !

అ) భూమిలోన పుట్టేది ఏది ?
ఆ) తత్త్వము ఎక్కడ పుడుతుంది ?
ఇ) సర్వ సంపదలు ఎక్కడ పుడతాయి ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

10. భావమెట్లులుండె బలుకట్టిదై యుండు
పలుకు లెట్టి వైనఁబనులు నట్లు
పనులననుసరించి ఫలములు చేకూరు
పాపభయ విభంగ భావలింగ !

అ) మాట ఎలా ఉంటుంది ?
ఆ) పనులు ఎలా ఉంటాయి ?
ఇ) ఫలితం దేనిని అనుసరించి ఉంటుంది ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

LEVEL-2 : SHINING STAR

11. ఇది కాదదియను, నదికా
దిది యను, నిది యదియు వదలి యెదియో వదరున్
వదలని ముదములఁ బొదలగ
నదవదపడి చెదరి యెడఁద హరిహరనాథా !

అ) మనసు ఎటువంటిది ?

ఆ) ఆనందాన్ని విడిచి కలత చెందేది ఏది ?

ఇ) పై పద్యానికి మకుటం ఏది ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

## రాజధర్మం

LEVEL-1 : RISING STAR

12. ఏపట్టున విసువక ర
క్షాపరుడవు గమ్ము ప్రజల చక్కి విపన్నుల్
గూపెట్టిన విని తీర్పుము :
కాపురుషులమీద నిడకు కార్యభరంబుల్

అ) రక్షాపరుడుగా ఎవరు ఉండాలి ?

ఆ) ప్రజలు సమస్యలు చెప్పుకున్నప్పుడు పాలకుడు ఏమి చేయాలి ?

ఇ) కార్యభారాన్ని ఎవరికి అప్పగించకూడదు ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారు చేయండి.

13. దేశవైశాల్య మర్థసిద్ధికిని మూల
మిల యొకింతైన గుంట కాల్వలు రచించి
నయము పేదకు నరిఁ గోరునను నొసంగి
ప్రబలఁ జేసిన నర్థ ధర్మములు పెరుఁగు

అ) అర్థసిద్ధికి మూలమైనది ఏది ?

ఆ) నేల చిన్నది అయితే ఏమి చేయాలి ?

ఇ) ధర్మార్థములు ఎప్పుడు పెరుగుతాయి ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

14. కన్నొకటి నిద్రవోఁ బెఱకంట జాగ
రంబు గావించు భూరుహాగ్రంబు మీఁది
యచ్ఛభల్లంబుగతి భోగ మనుభవించు
నెడను బహిరంతరరులపై దృష్టివలయు

అ) రాజు ఎలా మెలగాలి ?

ఆ) ఎలుగుబంటి ఎలా నిద్రపోతుంది ?

ఇ) రాజులు ఎవరిపై దృష్టి ఉంచాలి ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

15. ధనముఖ్యము కేవల మే
పనికిన్ రాదాస్థ గలిగి పలువురు ప్రభువుల్
పని సేయక తద్వశ్యం
బునకు నలోభానృశంస్యముల్ బుతము జెలుల్
అ) ఏ పనికైనా ముఖ్యము కానిది ఏది ?
ఆ) రాజుకు ఎవరి సహాయం ఉండాలి ?
ఇ) అధికారులు ఆసక్తిగా పని చేయడానికి రాజు ఏమి చెయ్యాలి ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**LEVEL-2 : SHINING STAR**

16. హితులు హితాహితులు సదా
హితులునునై రాజు నెడల నిటు త్రివిధమునన్
క్షితి ననుచరు లుందురు సం
తతమున్ మఱి వారిఁ దెల్పెదన్ విను మనఘా
అ) ఈ పద్యంలో మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?
ఆ) రాజు వద్ద ఉండే మూడురకాల అనుచరులు ఎవరు ?
ఇ) ఎప్పటికీ కీడు తలపెట్టని అనుచరులు ఎవరు ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

17. మొదలనె యొరుదల కానిం
జెదరంగా నాడకాత్మఁ జింతింపు పదిం
బదిగ మృష యేని మఱి విదు
ముదస్తుఁగాఁ గాక యుండ నొక్క మతమునన్
అ) సన్నిహితులలో ఎక్కువగా ఎవరు ఉంటారు ?
ఆ) చాడీలు చెప్పేవారిని ఏమి చేయాలి ?
ఇ) రాజు అబద్ధం చెప్పిన వారిని ఎలా ఉపయోగించుకోవాలి ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

18. మొదలఁ బెనిచి పిదపఁ గుదియింప నెవ్వాఁడుఁ
దనదు తొంటిహీన దశఁ దలంపఁ
దలుగుఁ గాన శీల మరయుచుఁ గ్రమ వృద్ధిఁ
బెనిచి వేళవేళఁ బనులుఁ గొనుము
అ) అధికారుల విషయంలో రాజు ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలి ?
ఆ) అధికారుల స్థాయి తగ్గిస్తే ఏమి జరుగుతుంది ?
ఇ) పనులు ఎలా చేయించుకోవాలి ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**19.** ప్రజ లవిసి చన్నఁ బిలువ కప్పనులఁ గొలుచు
నమ్మి యిండ్లింధనంబున కాయె ననెడు
కలని నక్కైన యధికారిగల నృపతికి
నేడుదీవులు గొన్న సమృద్ధి లేదు

అ) ప్రజలు ఎందుకు రాజ్యాన్ని విడిచిపెడతారు ?

ఆ) చెడు అధికారులను దేనితో పోల్చారు ?

ఇ) చెడు అధికారులు గల రాజు పరిస్థితి ఎలా ఉంటుంది ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**20.** పదను వచ్చుదాఁక నపరాధిపై రోష
మాఁగి చెఱుపవలయు పదను వేచి
లక్ష్యసిద్ధిదాఁక లావున శర మాఁగి
కాఁడ విడుచు వింటి వాఁడు వోలె

అ) అపరాధి విషయంలో రాజు ఎలా ఉండాలి ?

ఆ) విలుకాడు శరాన్ని ఎలా వేస్తాడు ?

ఇ) అపరాధి దండన విషయంలో రాజు ఎలా ఉండాలి ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**21.** పాత్రభూతు లెన్నఁ బరికించి యతఁడడు
గకయునొకఁడు సెప్ప కయు మునుపుగఁ
బనసపండ్లు దిగిన పరిగ స్వప్నము గన్న
నెతిగ నొసఁగి వెలఁగు పఱచు టొప్పు

అ) రాజు ఎటువంటి వారిని గుర్తించాలి ?

ఆ) సేవకునిని రాజు ఎలా సత్కరించాలి ?

ఇ) రాజు చేసే పనిని ఎలా పోల్చారు ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

# ప్రశ్న 2- పరిచిత గద్యం

## LEVEL-1 : RISING STAR

**పరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 M**

1. ఒకరోజు ఎల్లమ్మ రాకపోతే ఏదో వెలితనిపించేది. అలాంటిది పది రోజులు కనిపించక పోయేసరికి ఏవేవో ఆలోచనలు మనసులో మెదిలాయి. ఏ పనీ చెయ్యాలని అనిపించలేదు. ఎల్లమ్మని గురించే ఆలోచిస్తూ కూర్చున్నాను. అంతలో ఎవరో తలుపు తట్టిన శబ్దం వినిపించింది. వెళ్లి తలుపు తీశాను. ఎదురుగా ఎల్లమ్మే వుంది. ఎప్పటిలా కనిపించడంలేదు. ఏడ్చి ఏడ్చి కళ్లు ఉబ్బినట్లున్నాయి. జుట్టంతా చిందరవందరగా ఉంది. ఎప్పుడు తినిందో! ఏమో! నిలబడ్డానికి కూడా ఓపిక లేనట్లుంది.

ప్రశ్నలు :

అ) పదిరోజుల నుండి కనిపించనిది ఎవరు ?

ఆ) ఎల్లమ్మ రాకపోతే ఎవరికి వెలితనిపించేది ?

ఇ) రచయిత్రికి ఎల్లమ్మ ఎలా కనిపించింది ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

2. కొందరు మంచి వక్త కావాలనే ఉబలాటంతో గొప్ప వక్తల్ని అనుకరిస్తారు. అందువల్ల ప్రయోజనం ? అతడు గొంతెత్తగానే ఎవర్ని అనుకరిస్తున్నాడో ప్రేక్షకులకు తెలిసిపోతుంది. అంతే సభలో కలకలం ప్రారంభం అవుతుంది. చౌకబారు అనుకరణలని నవ్వుకుంటారు. అసలు అసలే. నకిలీ నకిలేయే గదా ? మనం మనంగా ఉన్నపుడే మనకు ప్రత్యేక స్థానం వుంటుంది. అత్యంత నైపుణ్యంతో చేయబడి అచ్చంగా గులాబిపువ్వే అనే భ్రమకలిగించే కాగితం పువ్వులో, గులాబీలో వుండే సుగంధాన్ని నింపగలమా? అందుకే అనుకరణ మంచిది కాదు.

ప్రశ్నలు :

అ) కొందరు మంచి వక్త కావాలనే ఉబలాటంతో ఏం చేస్తారు ?

ఆ) మనకు ప్రత్యేక స్థానం ఎప్పుడు ఉంటుంది ?

ఇ) కాగితం పువ్వులో దేనిని నింపలేము ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

3. ఒక రోజున పాఠాలు చెప్పడం అయిపోయాక, యింకా చీకటి పడలేదు కదా ! అని బొమ్మలు వెయ్యమన్నారు. నేను విమానం బొమ్మ, ఇల్లు బొమ్మ, కిరసనాయిలు బుడ్డిదీపం బొమ్మా వేసాను. యుద్ధం రోజులు, తరచుగా ఆకాశంలో కాస్త కిందనించి విమానాలు ఎగురుతుండగా చూసినందువల్లనో ఏమో ! అది వేసాను. మా ప్రయివేటు చెప్పే అరుగు ఎదురుగా రోడ్డుమీద కిరసనాయిలు వీధి దీపం వుంది. అప్పుడే ఒకాయన చిన్ననిచ్చెనతో వచ్చి బుడ్డి దీపంలో కిరసనాయిలు వేసి వెళ్ళడం చూసినందువల్ల మనసులో ఆ రూపం మెదిలి దానిబొమ్మ వేసాను. ఆ రోజుల్లో మావూళ్ళో పెద్దపెద్ద రోడ్లలో మాత్రమే కరెంటు దీపాలు ఉండేవి. మిగతా వీథులన్నిట్లో కిరసనాయిలు దీపాలే.

**ప్రశ్నలు :**

అ) బొమ్మలు ఎప్పుడు వెయ్యమన్నారు ?

ఆ) రచయిత విమానం బొమ్మ వేయడానికి కారణం ఏమిటి ?

ఇ) కరెంటు దీపాలు ఎక్కడ ఉండేవి ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

4. ఒక రోజు నేను పిల్లలకు వేసే టీకాల కోసం ఆసుపత్రికి వెళ్ళి వస్తున్నాను. చంకలో జీవని, భుజంపై వేలాడే హ్యాండ్ బ్యాగ్. సిటీ బస్సు నిండుగా ఉంది. ఆ జనం అరుపుల మధ్య "పాపను నాకివ్వమ్మా !" అంటూ జీవనిని అందుకున్నాడు ఒక వృద్ధుడు. నెరిసిన జుట్టూ, కాంతివంతమైన కళ్ళూ, గొంతులో పొంగి పొర్లుతున్న అనురాగంతో జ్ఞానదీపంలా ఉన్నాడాయన. స్టేజి దగ్గర ఆయన నాతోపాటు దిగాడు. 'థాంక్స్' అంటూ పాపను అందుకోబోతుండగా ఇంటిదాకా ఆహ్వానించవా అన్నాడు నవ్వుతూ. 'రండి' అంటూ ఇంటివైపుకి దారితీశాను.

**ప్రశ్నలు :**

అ) జీవని తల్లి ఎక్కడికి వెళ్ళివస్తున్నది ?

ఆ) 'పాపను నాకివ్వమ్మా !' అంటూ జీవనిని అందుకున్నది ఎవరు ?

ఇ) వృద్ధుడు ఎలా ఉన్నాడు ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

5. పరనింద పనికి రాదు. అంతమాత్రాన ఆత్మప్రశంస మంచిదని కాదు. మనలో ఎన్ని దోషాలున్నా ఇతరుల్ని దూషించడం మానవ సహజం. అది తప్పు. బుద్ధి స్థిరంగా ఉండడం అవసరం. నిమిష నిమిషానికి మతి చలించే తత్వం మంచిది కాదు. ఈ మంచిని పెంచుకుంటేనే మానవులకు సద్గతి కలుగుతుందని అన్నమాచార్యుల ప్రబోధం.

**ప్రశ్నలు :**

అ) మానవులకు సహజంగా ఉండే లక్షణం ఏమిటి ?

ఆ) ఎలాంటి తత్వం మంచిది కాదు ?

ఇ) మానవులకు సద్గతి ఎలా కలుగుతుంది ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

6. "ఏమీ లేదమ్మా... డబ్బుదేముంది ? ఒక గంటసేపు గంప నెత్తిన పెట్టుకొని రెండు వీధులు తిరిగితే నా కూలి వచ్చేస్తాది. రోజుకో ఇరవైరూపాయలు మిగిలితే ఆ రోజు పండగే. అంత పప్పు అన్నం తింటాం. కానీ నీలాగ వచ్చినపుడల్లా 'ఎల్లమ్మా' అని ఇంత ఆప్యాయంగా ఎవరు పిలుస్తారు. అట్లా పిలిస్తే నాకెంతో ఆనందంగా ఉంటుందమ్మా... ఎన్ని రోజులు నువ్వు తినే కూడు పెట్టింటావు. ఒక పూట నేనింట్లో పనిజేస్తే దానికి నువ్వు డబ్బులివ్వాలా? ఏదో అవసరం గనక చేస్తిని..." అంది. ఎల్లమ్మ మాటలకి బిత్తరపోయాను. ఆ రోజు నుంచి ఎల్లమ్మ మా ఇంట్లో ఒక మనిషిగా కలిసిపోయింది. ఎప్పుడూ తనెనుక ఇంత గతముందని చెప్పింది కాదు.

ప్రశ్నలు :

అ) ఎల్లమ్మకు ఏరోజు పండగలా ఉంటుంది ?

ఆ) రచయిత్రి ఎవరిని ఆప్యాయంగా పిలిచేది ?

ఇ) ఎవరి ఇంట్లో ఎల్లమ్మ ఒక మనిషిగా కలిసిపోయింది ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

7. ప్రసంగం సరళ వ్యావహారిక భాషలో ఉండాలి. తమ పాండిత్య ప్రకర్ష చూపించడానికి పెద్దపెద్ద పదాలు వేసి శ్రోతల మెప్పును పొందాలనుకుంటారు కొందరు, కొన్ని సభల్లో అలాంటి భాషకు విలువ ఉండవచ్చును. కాని బహిరంగ సభల్లో మాట్లాడేటప్పుడు ఎంతటి పండితుడైనా సరళ వ్యావహారిక భాషనే ఉపయోగించాలి. శ్రోతలు మనం చెప్పేవి వినాలని వస్తారు. కాని మన నుంచి భాష నేర్చుకోవడానికి సభలకు రారు.

ప్రశ్నలు :

అ) ప్రసంగం ఎలాంటి భాషలో ఉండాలి ?

ఆ) కొందరు శ్రోతల మెప్పును ఎలా పొందాలనుకుంటారు ?

ఇ) బహిరంగ సభల్లో ఎలాంటి భాషను ఉపయోగించాలి ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

8. ఎనిమిది వీథులతో కూడిన మా పేటలో తొంభైఅయిదు శాతంమంది చేనేత కుటుంబాలవారే. వృత్తిపని చేసుకునేవారూ, ప్రతివీథిలోనూ అయిదారు చొప్పున వెలసిన మూసల (క్రూసిబుల్స్) కంపెనీల్లోనూ, ఇత్తడి, అల్యూమినియం పోతపాత్రల్ని తయారు చేసే కంపెనీల్లోనూ పనిచేసేవారూ సగంకన్న ఎక్కువే వుండేవారు. మిగిలినవారు బట్టల దుకాణాల్లో గుమాస్తాలుగా పనిచేస్తుండేవారు. అప్పట్లో చదువుకునేవారు చాలా తక్కువ. అంతా శ్రామిక వర్గమే. నా పద్నాలుగో ఏట తూర్పు గోదావరి జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో జరిగిన మహాసభల సందర్భంగా ఆర్ట్ ఎగ్జిబిషన్ పెట్టారు. అందులో ప్రదర్శించిన నా చిత్రానికి ప్రథమ బహుమతి రావడం, డాక్టర్ గరికపాటి రాజారావుగారి చేతులమీదుగా ఆ బహుమతిని అందుకోవడం, అదే నా తొలి బహుమతి కావడం నాకో కొత్త అనుభవం.

ప్రశ్నలు :

అ) ఆర్ట్ ఎగ్జిబిషన్ ఎక్కడ జరిగింది ?

ఆ) రచయిత ఏ వయసులో బహుమతి అందుకున్నారు ?

ఇ) చేనేత కుటుంబాలవారు ఎంతమంది ఉండేవారు ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

9. మంగళవారం రాత్రి టీవీలో జీవనితో ఇంటర్వ్యూ. స్కూల్లో రికార్డు చేసినట్టున్నారు. శ్రీవారు హడావిడి చేస్తున్నారు. స్నేహితులను ఇంటికి పిలిచారు. ఇంట్లో పండుగ వాతావరణం. అందరికీ జీవనిని చూపించి "షీ ఈజ్ మై 'ప్రైడ్ చైల్డ్' అని పరిచయం చేశాడు. ఈ హడావిడిని మౌనంగా గమనిస్తున్నాను. ఎనిమిది గంటలకు ప్రోగ్రాం మొదలైంది. ముందుగా జీవని గురించి ఆ పాఠశాల ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు టి.విలో వచ్చాయి. చివరిగా జీవనితో ఇంటర్వ్యూ. వారు ఎన్ని ప్రశ్నలు వేసినా జీవని సమాధానం మౌనమే.

ప్రశ్నలు :

అ) టీవీలో జీవనితో ఇంటర్వ్యూ ఎప్పుడు వచ్చింది ?

ఆ) హడావిడి చేసింది ఎవరు ?

ఇ) ముందుగా ఎవరు చెప్పిన విషయాలు టీవీలో వచ్చాయి ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

10. పరధనాపేక్ష పనికిరాదు అన్నారు అన్నమయ్య. ఈనాడు సమాజంలో ఎందరినో చూస్తున్నాము. సులభ ధనం కావాలి. కష్టం లేకుండా ధనం సంక్రమించాలి. ప్రాణాపాయముంటే ఉండవచ్చుగాక. అయినా కొందరు దోపిడీ మూలంగా సంపాదిస్తున్నారు. ఇది మంచిది కాదు. నిందలపాలు కాకుండా జీవించడం ఉత్తమ లక్షణం. కానీ ఒక్కోసారి మన తప్పిదం లేకున్నా నిందలూ, అనుమానాలు వస్తుంటాయి. అలాంటి వాటికి చోటివ్వకుండా బతకడం ముఖ్యం. ఇది కష్టసాధ్యమే కావచ్చు గాక. కానీ అలవరచుకోవడం అవసరం.

ప్రశ్నలు :

అ) పరధనాపేక్ష పనికిరాదు అన్నది ఎవరు ?

ఆ) ఏ విధంగా జీవించడం ఉత్తమ లక్షణం ?

ఇ) ప్రాణాపాయం ఎప్పుడు ఉండవచ్చు ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

## ప్రశ్న 3- రామాయణం కాండల పేర్లు

### LEVEL-1 : RISING STAR

**రామాయణ వాక్యాలు ఏఏ కాండలకు చెందినవో గుర్తించి రాయడం.** **8 M**

1. అ) రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.
   ఆ) విరాధుని మాట ప్రకారం శరభంగ మహర్షి దర్శనానికి బయల్దేరారు.
   ఇ) సభలోని వారంతా శ్రీరామ పట్టాభిషేకాన్నే సమర్థిస్తూ హర్షధ్వానాలు చేశారు.
   ఈ) తార మాటలను పెడచెవిన పెట్టాడు వాలి.
2. అ) శ్రీరాముడి శోకాన్ని పోగొట్టే ప్రయత్నం చేశాడు సుగ్రీవుడు.
   ఆ) సరయూ నదీ తీరంలో 'కోసల' అనే సుప్రసిద్ధ దేశముంది.
   ఇ) హనుమంతుడు మహేంద్రగిరి శిఖరం మీద అడుగుపెట్టాడు.
   ఈ) రావణుడు సీతాదేవిని తీసుకొని ఆకాశమార్గం పట్టాడు.
3. అ) ఆలస్యం చేయకుండా శూర్పణఖను విరూపిని చేయమన్నాడు శ్రీరాముడు.
   ఆ) ఐంద్రాస్త్రమును ప్రయోగించి ఇంద్రజిత్తు తలను నేలకూల్చాడు లక్ష్మణుడు.
   ఇ) శ్రీరాముని రథాన్ని ప్రజలు నీడలా అనుసరించారు.
   ఈ) వాలి సుగ్రీవుల మధ్య యుద్ధం భీకరంగా జరుగుతుంది.
4. అ) అంగదుని చేతిలో రావణ కుమారుడు ఇంద్రజిత్తు ఓడిపోయాడు.
   ఆ) రామాయణ గాథను సంక్షిప్తంగా వాల్మీకికి వినిపించాడు నారదుడు.
   ఇ) భరతుడు నందిగ్రామం చేరుకుని పాదుకలకు పట్టాభిషేకం చేశాడు.
   ఈ) హనుమంతుని తోకకు నిప్పంటించి లంకంతా కలయదిప్పమన్నాడు రావణుడు.
5. అ) మారీచుని కంఠధ్వనిని రామునిదిగా భావించి సీత ఆందోళన చెందింది.
   ఆ) చైత్రశుద్ధ నవమినాడు కౌసల్యకు శ్రీరాముడు జన్మించాడు.
   ఇ) శ్రీరాముని ఎడబాటుకు దశరథుని మనసు కకావికలమైంది.
   ఈ) శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులైనారు.
6. అ) ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ సీతకు శుభశకునాలు తోచాయి.
   ఆ) ఒకనాటి అర్ధరాత్రి మాయావి కిష్కింధకు వచ్చి వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు.
   ఇ) రామకథ వాల్మీకి మనసులో నాటుకు పోయింది.
   ఈ) దండకారణ్యంలో మునుల ఆశ్రమాలను సందర్శిస్తూ పోతున్నారు సీతారామలక్ష్మణులు.
7. అ) శ్రీరాముడు యుద్ధనీతిని అనుసరించి సైన్యాన్ని వివిధ విభాగాలుగా విభజించాడు.
   ఆ) స్నానానికి నదిలోకి దిగిన వాల్మీకి చుట్టూ ఉన్న ప్రకృతి అందాలకు పరవశిస్తున్నాడు.
   ఇ) శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది.
   ఈ) శ్రీరామ కార్యానికి వెళుతున్న హనుమంతునికి సూర్యుడు తాపాన్ని కలిగించలేదు.
8. అ) లక్ష్మణుడు శూర్పణఖ ముక్కు చెవులు కోశాడు.
   ఆ) దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీద గుగ్గిలమైనాడు.
   ఇ) వాలితో వైరం ఎందుకు వచ్చిందో తెలపమన్నాడు శ్రీరాముడు.
   ఈ) రాత్రికాగానే పిల్లి ప్రమాణంలోకి తన శరీరాన్ని కుదించుకుని లంకలోకి ప్రవేశించాడు హనుమ.
9. అ) సంపాతి తన సోదరుని మరణానికి ఎంతో విలపించాడు.
   ఆ) శ్రీరామ వనవాస విషయంలో భరతుడు తల్లిని తప్పుబట్టాడు.
   ఇ) నారద మహర్షి ఒకనాడు మునిశ్రేష్ఠుడైన వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు.
   ఈ) తన తండ్రికి ఆత్మీయుడైన జటాయువుకు, సీత రక్షణ బాధ్యత అప్పగించాడు శ్రీరాముడు.

10. అ) సీతాదేవి దర్శనంతో ప్రధానకార్యం ముగిసింది హనుమంతునికి.
    ఆ) జాంబవంతుడు హనుమంతుణ్ణి చేరాడు.
    ఇ) విశ్వకర్మ కుమారుడైన నలుడు శిల్పకళా నిపుణుడు.
    ఈ) జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.
11. అ) పుత్ర వ్యామోహంతో కౌసల్య శ్రీరాముని వెంట వనవాసానికి సిద్ధపడింది.
    ఆ) రాముడు 'శీతేషువు' అన్న మానవాస్త్రాన్ని మారీచుడి పైకి ప్రయోగించాడు.
    ఇ) ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ సీతకు శుభశకునాలు తోచాయి.
    ఈ) 'రామరాజ్యం' అన్నమాట నేటికీ ఆదర్శమై నిలిచింది.
12. అ) లంకను కాల్చిన హనుమంతుడు సముద్రంలో తోకను చల్లార్చుకున్నాడు.
    ఆ) శ్రీరాముడు యుద్ధరంగంలో బ్రహ్మాస్త్రంతో రావణుని సంహరించాడు.
    ఇ) విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు బల, అతిబల అనే మంత్రాలను ఉపదేశించాడు.
    ఈ) మారీచుడు బంగారు జింకగా మారి శ్రీరాముని ఆశ్రమ ప్రాంతంలో తిరుగుతున్నాడు.

## ప్రశ్న 4 - కవి పరిచయాలు

4 M

LEVEL-1 : RISING STAR

1. "ప్రత్యక్ష దైవాలు" పాఠ్యభాగ కవిని గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.
2. "జలియన్ వాలాబాగ్" పాఠ్యభాగ కవిని గురించి రాయండి.
3. "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ కవిని గురించి రాయండి.
4. "రాజధర్మం" పాఠ్యభాగ కవిని గురించి రాయండి.
5. "యుద్ధ విజేత" పాఠ్యభాగ కవిని గురించి రాయండి.

## ప్రశ్న 5 : ప్రక్రియలు/నేపథ్యం

4 M

LEVEL-1 : RISING STAR

1. కథ / కథానిక
2. వ్యాసం
3. నాటకం
4. కన్యాశుల్కం (పాఠ్యభాగ నేపథ్యం)

## ప్రశ్న 6 : పాత్ర స్వభావాలు

4 M

### LEVEL-1 : RISING STAR

1. మంథర
2. సుగ్రీవుడు
3. భరతుడు
4. త్రిజట
5. విభీషణుడు
6. కైక
7. విశ్వామిత్రుడు
8. హనుమంతుడు
9. మారీచుడు

### LEVEL-2 : SHINING STAR

10. లక్ష్మణుడు
11. రాముడు
12. దశరథుడు
13. సీత
14. రావణుడు
15. ఇంద్రజిత్తు
16. వాలి

## ప్రశ్న 7 : పద్యభాగ వ్యాసరూప ప్రశ్నలు

8 M

### LEVEL-1 : RISING STAR

1. "ప్రత్యక్ష దైవాలు" పాఠం సారాంశాన్ని మీ సొంతమాటలలో వ్రాయండి ?
2. విద్యావంతులు ఎటువంటి గుణాలను కలిగియుంటారు ?
3. 'జలియన్ వాలాబాగ్' దురంతాన్ని సవివరంగా తెల్పండి ?
4. "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో వ్రాయండి ?
5. యామునాచార్యులు చెప్పిన రాజనీతి సారాంశాన్ని మీ సొంతమాటలలో వ్రాయండి ?
6. "యుద్ధవిజేత" పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో వ్రాయండి ?

### LEVEL-2 : SHINING STAR

7. 'ప్రత్యక్ష దైవాలు' పాఠం ఆధారంగా ధర్మవ్యాధుని వ్యక్తిత్వము విశ్లేషించండి ?
8. వ్యక్తుల నిత్యజీవితంలో నైతిక విలువల అవసరం తెల్పండి ?
9. ఆంగ్లేయుల నిరంకుశత్వ పాలనలో భారతీయుల పరిస్థితిని మీ సొంతమాటలలో వ్రాయండి ?
10. ఐకమత్యాన్ని గురించి ఏవి ఎలా బోధిస్తున్నాయో వ్రాయండి ?
11. అనుచరులు ఎన్ని రకాలుగా ఉంటారు ? వారి స్వభావాలు విశ్లేషించండి ?
12. యుద్ధాలను నివారించడానికి, శాంతిని నెలకొల్పడానికి ఏం చేయాలి ?
13. "వృద్ధాశ్రమాలు పెరిగిపోతున్న నేటి రోజుల్లో తల్లిదండ్రుల సేవను మించిన ధర్మం లేదు" అనే ధర్మవ్యాధుని అభిప్రాయ ప్రాధాన్యతను ప్రత్యక్ష దైవాలు పాఠమాధారంగా వివరించండి ?
14. "శతక మాధుర్యం" పాఠం ఆధారంగా పది నీతి వాక్యాలు వ్రాయండి ?
15. స్వాతంత్ర్య ఉద్యమంలో తెలుగు నేలపై పోరాడిన యోధుల జీవితాలను ప్రస్తావించండి ?
16. ప్రజలు నష్టపోయినప్పుడు వారిని పాలకులు, అధికారులు ఎలా ఆదుకోవాలి ?

## ప్రశ్న 8 : గద్యభాగ వ్యాసరూప ప్రశ్నలు

8 M

### LEVEL-1 : RISING STAR

1. బతుకు గంప పాఠం ఆధారంగా ఎల్లమ్మ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి ?
2. మంచి వక్తగా ఎదగాలంటే ఏం చేయాలో పాఠం ఆధారంగా రాయండి ?
3. జీవని పాఠం ఆధారంగా మీరు గ్రహించిన విషయాలను సొంతమాటల్లో రాయండి ?
4. అన్నమయ్య సంఘసంస్కరణాభిలాషను గురించి రాయండి ?

5. ఆధునిక విద్య వలన కలిగే ప్రయోజనాలను విపులీకరించండి ?
6. వీరరాజు గారికి ప్రేరణ కలిగించిన సన్నివేశాన్ని గురించి రాయండి ?
7. జీవనిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో తల్లి పాత్రను వివరించండి ?
8. కన్యాశుల్కం పాఠ్యభాగం ద్వారా కవి చెప్పదలచుకున్న అభిప్రాయం ఏమిటో రాయండి ?

**LEVEL-2 : SHINING STAR**

9. ఎల్లమ్మకు రచయిత్రికి గల అనుబంధం గురించి రాయండి ?
10. ఉపన్యాసంలో భాష ఎలా ఉంటే బాగుంటుంది ?
11. కొత్తగా ఉపన్యాసం చేసిన వ్యక్తి ఇంటికి వచ్చాక తనను తాను ప్రశ్నించుకోవాల్సిన అంశాలేమిటి ?
12. వీరరాజు గారి సాహిత్యాభిరుచిని వివరించండి ?
13. వెంకటేశం ఇంగ్లీషు చదువు విషయంలో వెంకమ్మ పట్టుపడ్డడంలో ఉద్దేశాన్ని మీ సొంతమాటల్లో రాయండి ?
14. పరనింద, పరధనాపేక్ష, సేవ, కులమతాలు, ఆత్మ పరిశీలన గురించి వ్యాఖ్యానించండి ?
15. బతుకు గంప పాఠ్యభాగ సారాంశాన్ని సంక్షిప్తంగా రాయండి ?

## ప్రశ్న 9 - ఉపవాచకం, రామాయణం వ్యాసరూప ప్రశ్నలు

**LEVEL-1 : RISING STAR** 8 M

1. రామాయణ ప్రాశస్త్యాన్ని / వైశిష్ట్యాన్ని గురించి రాయండి ?
2. సీతారామ కల్యాణాన్ని రాయండి ?
3. శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల కారణమేమిటి ?
4. సీతాపహరణ గురించి రాయండి ?
5. శ్రీరామ సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది ?
6. సీతాన్వేషణ వృత్తాంతం రాయండి ?
7. లంకాదహనం గురించి రాయండి ?

**LEVEL-2 : SHINING STAR**

8. రామాయణం ఆధారంగా శ్రీరాముని ఉత్తమ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.
9. రామాయణం ఆధారంగా విశ్వామిత్రుడు ఉత్తమ గురువు అని నిరూపించండి.
10. సేతువు నిర్మాణం గురించి రాయండి.
11. రామ రావణ యుద్ధాన్ని గురించి రాయండి.
12. రామాయణంలోని మానవ సంబంధాల గురించి రాయండి.

## ప్రశ్న 10 : సృజనాత్మక ప్రశ్నలు

**LEVEL-1 : RISING STAR** 8 M

1. "బతుకుగంప" పాఠం ఆధారంగా ఎల్లమ్మ, రచయిత్రులు మధ్య చర్చను సంభాషణ రూపంలో రాయండి.
2. మీ పాఠశాల విద్యార్థికి వక్తృత్వ పోటీలో జిల్లాస్థాయి బహుమతి వచ్చింది. అతనిని అభినందిస్తూ అభినందన పత్రం రాయండి.
3. ప్రకృతిలో మీరు చూసిన అందమైన ప్రదేశాన్ని వర్ణిస్తూ రాయండి.
4. మీ ఊరిలో జరిగే నాటక ప్రదర్శనకు ప్రేక్షకులకు ఆహ్వానం పలుకుతూ కరపత్రాన్ని తయారుచేయండి.
5. మీ పాఠశాలలో జరిగే భాషోత్సవాలకు ప్రముఖ కవి వచ్చారు. తెలుగు కవుల గురించి తెలుసుకోవడానికి ప్రశ్నావళిని తయారుచేయండి.
6. మీ పాఠశాలలో నిర్వహించే పద్యాల పోటీలో విద్యార్థులందరూ పాల్గొనాలని కోరుతూ ఒక ప్రకటన రాయండి.
7. విద్య / ఉద్యోగాల నిమిత్తం తమకు దూరంగా ఉంటున్న పిల్లల గురించి తల్లి / తండ్రి అభిప్రాయాన్ని ఆత్మకథగా రాయండి.
8. కష్టాలకు కుంగిపోకుండా ధైర్యంగా మెలగాలని తెలియచేస్తూ నీ మిత్రునికి లేఖ రాయండి.
9. పాఠంలో మీకు నచ్చిన ఏదైనా పద్య భావానికి తగిన నీతికథ / గేయం / కవిత రాయండి.

**LEVEL-2 : SHINING STAR**

10. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మిమ్మల్ని ఉపన్యాసం ఇవ్వమని అడిగారు. ఆ ఉపన్యాస ప్రతిని ఎలా సిద్ధం చేస్తారో తెల్పండి.
11. ఆంగ్లేయుల దురాగతాలను వ్యతిరేకిస్తూ భారత వీరుడి ఏకపాత్రను రాసి, ప్రదర్శించండి.
12. మీకు నచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడిని ప్రశంసిస్తూ అభినందన పత్రం రాయండి.
13. మీ అభిరుచులేమిటి ? మీ చదువును, అభిరుచులను ప్రోత్సహించిన వారి గురించి రాయండి.
14. మీరు చూసిన చిత్రకళా ప్రదర్శన గురించి పత్రికకు ఒక వ్యాసం రాయండి.
15. "పరితపిస్తున్న పర్యావరణం – ప్రకృతిని కాపాడుకోవలసిన తరుణం" ఈ అంశంపై ప్రసంగ వ్యాసం రాయండి.
16. పాఠంలోని సన్నివేశాల ఆధారంగా లలిత, విశ్వనాథం లేదా లలిత మరియు తరగతి ఉపాధ్యాయుల మధ్య చర్చను సంభాషణ రూపంలో రాయండి.
17. మీ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నీవు ఎలా తోడ్పడతావు ?
18. మీరు పాఠశాలకు నాయకులైతే ఏయే కార్యక్రమాలను ఏ విధంగా నిర్వహిస్తారో తెలియచేస్తూ ఒక వ్యాసం రాయండి.
19. మీ గ్రామ / పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధి సేవలను అభినందిస్తూ అభినందన పత్రాన్ని తయారుచేయండి.
20. కన్యాశుల్కం పాఠాన్ని సొంతమాటలలో కథగా మార్చి రాయండి.
21. యుద్ధాల వలన వచ్చే నష్టాలను, శాంతి వలన చేకూరే ప్రయోజనాలను పట్టిక రూపంలో రాయండి.
22. కింది కవితను పొడిగించండి.

    నేనే సైనికుడనైతే..........
    దేశ రక్షణకు పాటు పడతాను.
    దేశ గౌరవాన్ని కాపాడుతాను.
    మువ్వన్నెల జాతీయపతాకం కీర్తి నిలుపుతాను.
    నేనే సైనికుడనైతే ...........

23. అన్నమయ్య ఆరాధనోత్సవాలను గురించి తెలుపుతూ గోడపత్రిక తయారు చేయండి.
24. కౌశికుడు – ధర్మవ్యాధుల వృత్తాంతాన్ని సంభాషణ రూపంలో రాయండి.

## ప్రశ్న 11 : అలంకారం

**LEVEL-1 : RISING STAR**

**అలంకారాన్ని గుర్తించి, పేరు, లక్షణం రాయండి.** **2 M**

1. సుందర దరహాస రుచులు
2. అక్షర జ్ఞానం లేని నిరక్షర కుక్షి ఈ క్షితిలో ప్రత్యక్షముగా కష్టముల పాలగును.
3. లక్ష భక్ష్యములు భక్షించే లక్ష్మయ్యకు ఒక భక్ష్యము లక్ష్యమా ?
4. గుసగుసలతో కొమ్మ కొమ్మపై నివసించి ముక్కులానించు లకుముకి పిట్ట దంపతులు.
5. రాజు కువలయానందకరుడు
6. లేమా ! దనుజుల గెలువగలేమా ?
7. ఈ వెన్నెల పాలవెల్లియా అన్నట్లున్నది.
8. ఆకాశం కాటుకను వర్షిస్తున్నట్లుంది.
9. ఆ ఏనుగు నడుస్తున్న కొండా అన్నట్లుంది.
10. మా నూతిలో నీళ్ళు పాతాళానికి చేరాయి.
11. అతడు తాటిచెట్టంత పొడవున్నాడు.
12. సముద్రపుటలలు ఆకాశాన్ని తాకుతున్నాయి.
13. పి.టి. ఉష గాలి కంటే వేగంగా పరుగెత్తింది.

14. మలయగిరి నుండి వచ్చే గాలి గాలి.
15. అమ్మ చూపించే ప్రేమ ప్రేమ.

LEVEL-2 : SHINING STAR

16. మన వేటికి నూతనమా !
తన మానిని బ్రేమ ? తనకు దక్కితినసుమా
ననుమానక దయ దనరం
దనరంతులు మాని నరసధవు రమ్మనవే.
17. సుదతీ నూతన మదనా
మదనాగ తురంగ పూర్ణమణి మయ సదనా
సదనామయ గజరదనా
రదనాగేంద్ర నిభకీర్తి రసనరసింహా !
18. అమ్ముదుసల్ల యుదగ్ర శోకవహ్ని నార్పవయ్య
19. సంసార సాగరాన్ని ఈదటం కష్టం.
20. ప్రభుత్వం రైతులపై దయావర్షం కురిపించింది.
21. నేడు ధర ధర బాగా పెరిగిపోతుంది.
22. ఈ ఏడు ఏడు రోజులపాటు వ్రతం చేయాలి.
23. గోరువంక వంక చూసెను.
24. ఆ కొమ్మ కొమ్మ వంచి పూలు కోసెను.
25. రాజా ! నీది శుభంకర కరం
27. ఇది కాదది యనునదికా
దిదియను నిది నదియు వదలి యెదియో వదరున్
వదలని ముదముల బొదలగ
నదవదపడి చెదరి యెదద హరిహరనాథా
28. పెరుగును యెంత చిలికినా వెన్ననే ఇస్తుంది. అలాగే మంచివారిని యెంత బాధించినా మంచే చేస్తారు.
29. దుఃఖ సముద్రము భారతీయ హృద్ద్వారము సొచ్చెన్.
30. శత్రువుని మిత్రుని విపత్తుని జయింపుము. రజింపుము. భంజింపుము.
31. గజకచ్ఛప మూషికంబులు వనజల బిలము నందు ప్రవేశించాయి.
32. సూర్యచంద్రులు దివారాత్రములకు అధిపతులు.
33. ప్రాయము జలకల్లోల ప్రాయము

## ప్రశ్న 12 : ఛందస్సు

LEVEL-1 : RISING STAR

**గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి పద్యం పేరు రాయండి.** 2 M

1.

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| ఎంతయు | వృద్ధులై | తమకు | నీ వొక | రుండవ | తెప్పగాc | గన (త్యంత) |

ఈ పద్యపాదంలో భ-ర-న-భ-భ-ర-వ అనే గణాలు వరుసగా వచ్చాయి కావున ఇది 'ఉత్పలమాల' పద్యం.

2.

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| అనుప | మ మెట్టి | వారల | కు నంద | దు ధర్మ | పథంబు | ధాత్రిలో |

ఈ పద్యపాదంలో న-జ-భ-జ-జ-జ-ర అను గణాలు వరుసగా వచ్చాయి కావున ఇది 'చంపకమాల' పద్యం.

3.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| మ | స | జ | స | త | త | గ |
| U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |
| నీతిప్రా | ధవిహా | రులైన | నిపుణుల్ | నిందింప | నీమెచ్చ | నీ |

ఈ పద్యపాదంలో మ-స-జ-స-త-త-గ అనే గణాలు వరుసగా వచ్చాయి కావున ఇది 'శార్దూల' పద్యం.

4.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| స | భ | ర | న | మ | య | వ |
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| ధరలో | నెంతటి | దుర్జనుం | డయిన | సత్సంగ | ప్రభావం | బుచే |

ఈ పద్యపాదంలో స-భ-ర-న-మ-య-వ అనే గణాలు వరుసగా వచ్చాయి కావున ఇది 'మత్తేభ' పద్యం.

**LEVEL-2 : SHINING STAR**

5.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| న | జ | భ | జ | జ | జ | ర |
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| జలియ | నుబాగు | లోజను | లఁజంపి | నరక్త | మువర్ష | పాతముం |

ఈ పద్యపాదంలో న-జ-భ-జ-జ-జ-ర అను గణాలు వరుసగా వచ్చాయి కావున ఇది 'చంపకమాల' పద్యం.

6.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| భ | ర | న | భ | భ | ర | వ |
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| రౌలటు | శాసనం | బుసమ | రంబున | గెల్చిన | దానికం | కుగా |

ఈ పద్యపాదంలో భ-ర-న-భ-భ-ర-వ అనే గణాలు వరుసగా వచ్చాయి కావున ఇది 'ఉత్పలమాల' పద్యం.

7.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| న | జ | భ | జ | జ | జ | ర |
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| తెలివి | యొకింత | లేనియె | డదృప్తుఁ | డనై క | రిభంగి | సర్వమున్ |

ఈ పద్యపాదంలో న-జ-భ-జ-జ-జ-ర అను గణాలు వరుసగా వచ్చాయి కావున ఇది 'చంపకమాల' పద్యం.

**మరికొన్ని పద్యపాదాలకు గణవిభజన చేసి పద్యం పేరు రాయండి.**

8. లేవో గానలఁ గందమూల ఫలముల్, లేవో గుహల్తోయముల్
9. యూరపు దేశ మెక్కడల హూణ కిరాట పుళిందు లేడ ? యూ
10. ప్రళయపయోదముల్ గురియు భంగి ఫరంగి పిరంగి గుండ్ల గుం
11. నీతిందాన తలంచి చేయఁబని గానీ కాకపోనీ బల (వ్రా)
12. ఎఱుఁగ నగున్ స్వశక్తి నవనీశుఁడు నాలుగుపాళ్ల మూఁడు పా

## ప్రశ్న 13 (అ) : అర్థాన్ని రాయడం

**LEVEL-1 : RISING STAR**

**గీత గీసిన పదానికి అర్థం రాయండి.** 1 M

1. <u>ముకురం</u>లో తన ముఖాన్ని చూసి పిల్లవాడు ఆశ్చర్యపోయాడు.
2. మనము ఎవ్వరినీ <u>అపహాస్యం</u> చేయకూడదు.
3. కురుక్షేత్ర సంగ్రామంలో <u>రుధిరం</u> ఏరులైపారింది.
4. చక్కని వాక్కే మనషికి <u>భూషణం.</u>

5. కానలలో క్రూరమృగాలు ఉంటాయి.
6. పిల్లలు వేణువును ఊదుతూ ఆనందిస్తున్నారు.
7. మన స్వప్నం సాకారం కావడానికి బాగా కృషి చేయాలి.
8. ఈ వాక్యం కాస్త తర్జుమా చేసిపెట్టు.
9. విజయం సాధించడానికి వ్యూహం అవసరం.
10. మానవులకు ధనంపై అపేక్ష మంచిదికాదు.

## ప్రశ్న 13 (ఆ) : అర్థాన్ని గుర్తించడం

### LEVEL-1 : RISING STAR

**గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి.** 1 M

**11. అతడు దేశానికి సేవ చేయాలనే వాంఛతో సైన్యంలో చేరాడు.**
అ) కోరిక ఆ) ఆందోళన ఇ) ఆవేదన ఈ) కోపం

**12. వాగ్గేయకారులలో అన్నమయ్య ఘనత ఎనలేనిది.**
అ) సంగీతం ఆ) గొప్పదనం ఇ) వీరత్వం ఈ) వాద్యం

**13. అతిథికి ఏ వెలితి లేకుండా చూసుకోవాలి.**
అ) లోటు ఆ) వసతి ఇ) ఆహారం ఈ) ఎక్కువ

**14. బుద్ధుడు సర్వస్వాన్ని త్యజించి భిక్షువుగా మారాడు.**
అ) కోరుకుని ఆ) సంపాదించి ఇ) తీసుకొని ఈ) విడిచి

**15. పూష్టం వచ్చినప్పుడు వైద్యుడిని సంప్రదించాలి.**
అ) కోపం ఆ) ఆకలి ఇ) జ్వరం ఈ) నిద్ర

**16. హితులు మన జీవితాన్ని ప్రభావితం చేస్తారు.**
అ) చెడు కోరేవారు ఆ) మంచికోరేవారు ఇ) ధైర్యవంతులు ఈ) పిరికివారు

**17. వెన్నెల రాకతో అంధకారం తొలగిపోయింది.**
అ) కాంతి ఆ) ఎండ ఇ) వెలుగు ఈ) చీకటి

**18. మానస సరోవరం హిమాలయాల్లో ఉంది.**
అ) కొలను ఆ) కొండ ఇ) పర్వతం ఈ) నది

**19. మంచి ప్రవర్తనకు చిన్నతనంలోనే బీజం పడాలి.**
అ) ఆధారం ఆ) నేల ఇ) విత్తనం ఈ) నీరు

**20. కఠిన పదాలకు శబ్దకోశంలో అర్థాలు ఉంటాయి.**
అ) కరపత్రం ఆ) పత్రిక ఇ) గ్రంథాలయం ఈ) నిఘంటువు

### LEVEL-2 : SHINING STAR

**మరికొన్ని పదాలకు అర్థాలు రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 21. జనకుడు | 22. అమరులు | 23. హర్మ్యాలు | 24. హితము | 25. ఆశ్రయం |
| 26. పొద్దస్తమానం | 27. స్తిమితపడు | 28. దిక్కు | 29. దృప్తుడు | 30. ఖ్యాతి |
| 31. తల్పం | 32. భాస్వంతుడు | 33. సానపట్టు | 34. ఆసీనులగు | 35. కాటకం |
| 36. సితజాతి | 37. తులువ | 38. నిష్కల్మషం | 39. ఉత్తరోత్తరా | 40. పికము |
| 41. నెమ్మి | 42. నెత్తావి | 43. విన్యాసాలు | 44. ఆత్మస్థైర్యం | 45. లేశము |
| 46. కాపురుషుడు | 47. ఆస్థ | 48. భిషక్కులు | 49. మృషలు | 50. శిస్తు |
| 51. ఖాయిలా | 52. గొట్టికాయలు | 53. తథ్యం | 54. దరహాసం | 55. ఆద్యుడు |
| 56. సద్గతి | 57. ఆరడి | | | |

## ప్రశ్న 14 (అ) : పర్యాయపదాలు రాయడం

LEVEL-1 : RISING STAR

### గీత గీసిన పదాలకు పర్యాయపదాలు రాయడం. 1 M

1. దశరథుని పుత్రుడు శ్రీరాముడు.
   (గీత గీసిన పదానికి పర్యాయపదాలు రాయండి)
2. జననికి జన్మభూమికి సమానమైనవి లేవు.
3. సంపాదించిన సొమ్మును కొంత దాచిపెట్టడం మంచిది.
4. దేహం అలసిపోయేలా పనిచేస్తే హాయిగా ఉంటుంది.
5. గగనతలంలో పక్షి విహరిస్తుంది.
6. హరి కీర్తనలతో భక్తులు తరించారు.
7. కరి రాజును మావటివాడు అదుపులో పెడతాడు.
8. సభా వేదిక అందంగా తీర్చిదిద్దారు.
9. నమ్మించి కుత్తుక కోసేవారుంటారు జాగ్రత్త !
10. ఆర్తి తొలగే ఉపాయం చెప్పేవాడే నిజమైన మిత్రుడు.
11. రామరావణ రణం వర్ణనాతీతం.
12. హృదయాన్ని గెలిచి చూడు.
13. కోరిక తీరాలంటే సాధన తప్పనిసరి.
14. దేవుని పూజకు పూలు అవసరం.
15. వర్షానికి అడవులే ముఖ్యవనరు.
16. రవి తామరలకు బంధువు.
17. దేవతలు, రాక్షసులు సుధ కోసం పాల సంద్రాన్ని చిలికారు.
18. తుమ్మెద బృందం ఝుంకారం చేస్తున్నాయి.
19. రాజు క్షితిని పరిపాలిస్తాడు.
20. చింతలు కలకాలం ఉండవు.

## ప్రశ్న 14 (ఆ) : పర్యాయపదాలు గుర్తించడం

LEVEL-1 : RISING STAR

### గీత గీచిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి. 1 M

**21. నేటి కాలంలో లేఖ రాయడం కనిపించుటలేదు.**

అ) వ్యాసం, సమాధానం ఆ) జాబు, ఉత్తరం ఇ) నివేదిక, అర్జీ ఈ) వినతిపత్రం, విన్నపం

**22. జగత్తుకు ధనమే మూలము.**

అ) నగలు, సొత్తు ఆ) బంగారం, భూమి ఇ) నగదు, డబ్బు ఈ) సంపద, కలిమి

**23. యుద్ధంలో గెలువడం కోసం ప్రయత్నిస్తారు.**

అ) రణం, సంగ్రామం ఆ) పోరు, ఆట ఇ) కత్తిసాము, కర్రసాము ఈ) భీకరం, భయంకరం

**24. భక్తుని కోరికలు భగవంతుడే తీర్చాలి.**

అ) సంపదలు, ఆస్తి ఆ) వాంఛ, ఈప్సితం ఇ) ఆశ, కోపం ఈ) బెంగ, ఫలితము

**25. మేను వంచి పనిచేస్తే ఫలితం తథ్యం !**

అ) నడుము, చేయి ఆ) శరీరం, కాయం ఇ) తల, శిరస్సు ఈ) కాలు, చేయి

**LEVEL-2 : SHINING STAR**

**మరికొన్ని పర్యాయపదాలు :**

| | | |
|---|---|---|
| 26. వస్త్రం | – | వలువ, అంబరం, పటము, వసనం |
| 27. చక్షువు | – | కన్ను, అక్షి, నయనం, నేత్రం, అంబకం |
| 28. వహ్ని | – | అగ్ని, నిప్పు, అగ్గి, అనలం |
| 29. ఝషం | – | చేప, మత్స్యం, మీను |
| 30. ప్రభాతవేళ | – | ఉదయం, ప్రాతఃకాలము, వేకువజాము |
| 31. పండితుడు | – | కోవిదుడు, విద్వాంసుడు, బుధుడు |
| 32. భుజగం, భుజంగం | – | పాము, సర్పము, ఫణి |
| 33. మనీషి | – | బుద్ధిమంతుడు, ధీమంతుడు, మేధావి |
| 34. వక్త | – | ఉపన్యాసకుడు, మాటకారి, ప్రవక్త |
| 35. పయోదం | – | మేఘం, మబ్బు, అంబుదం, జలధరం |
| 36. ఉదకం | – | నీరు, సలిలం, జలం, తోయం |
| 37. ఏడాది | – | అబ్దం, సంవత్సరం, వర్షం |
| 387. వర్షం | – | వాన, వృష్టి |
| 39. రజని | – | చీకటి, రేయి, నిశి |
| 40. ఆట | – | నటన, లాస్యము |
| 41. కొండ | – | పర్వతం, అద్రి, గిరి |
| 42. క్షుధ | – | ఆకలి, క్షుత్తు |
| 43. శిక్షణ | – | అభ్యాసం, తర్ఫీదు |
| 44. కలను | – | యుద్ధం, సంగ్రామం, రణం |
| 45. వ్రాతము | – | సమూహము, గుమి, గుంపు |
| 46. జీతం | – | వేతనం, భృతి |
| 47. విజయం | – | గెలుపు, జయం |
| 48. కీర్తి | – | యశస్సు, పేరు, శాశ్వతమైనది |
| 49. ప్రాణం | – | ఉసురు, జీవం |
| 50. ఒరులు | – | ఇతరులు, పరులు |

## ప్రశ్న 15(అ) : ప్రకృతి రాయడం

**LEVEL-1 : RISING STAR**

**కింది వాక్యంలో గీత గీసిన పదానికి ప్రకృతి రాయండి.** 1 M

1. సీతాన్వేషణ కర్జమును హనుమ సకాలంలో పూర్తిచేశాడు.
2. రామలక్ష్మణులు విశ్వామిత్రుని జన్నమును రక్షించారు.
3. ఆటలలో గెలుపొందాలంటే దిటవు అయిన దేహం ఉండాలి.
4. కోపంతో ఆమె మోము తిప్పుకుంది.
5. పెళ్ళి ముగియగానే అందరూ బంతి భోజనానికి బయలుదేరారు.
6. పున్నమి రాతిరి చల్లని వెన్నెల కాసింది.
7. చందురుని వెన్నెలలో కలువలు వికసించాయి.
8. సరోవరంలో అంచలు ఈదుతున్నాయి.
9. రామరావణ యుద్ధంలో ఎందరో రక్కసులు మరణించారు.
10. మోనాలిసా చిత్తరువు అందరిని ఆకర్షించింది.

## ప్రశ్న 15(ఆ) : వికృతి గుర్తించడం

**LEVEL-1 : RISING STAR**

**కింది వాక్యంలో గీత గీసిన పదానికి వికృతిని గుర్తించండి.** 1 M

**11. పుత్రుడు పుట్టాలని తల్లిదండ్రులు కోరుకుంటారు.**
అ) సుతుడు ఆ) కొడుకు ఇ) బొట్టె ఈ) తనయుడు

**12. మానవత్వం లేని విజ్ఞానం వ్యర్థం.**
అ) విన్నాణం ఆ) ఎరుక ఇ) వికారం ఈ) తెలివి

**13. కష్ట సుఖములు కావడిలో కుండల వంటివి.**
అ) ఆనందం ఆ) సుకము ఇ) ఐశ్వర్యం ఈ) కస్తి

**14. హనుమ స్వామిభక్తి పరాయణుడు.**
అ) నేమి ఆ) శ్యామి ఇ) సామి ఈ) కామి

**15. మంచి ఫలితం రావాలంటే నిత్యము అభ్యాసం చేయాలి.**
అ) నిచ్చలు ఆ) నిత్తియము ఇ) నిత్తెము ఈ) నృత్యము

**16. ఆకాశంలో మేఘాలు దట్టంగా కమ్ముకున్నాయి.**
అ) మేగాలు ఆ) రాగాలు ఇ) మొగులు ఈ) జాగాలు

**17. ఆమె అద్భుతమైన నాట్యం చేసింది.**
అ) నట్టువ ఆ) నట్టెం ఇ) నృత్యం ఈ) హాస్యం

**18. ఆ చిత్రం అపూర్వం అనిపించేలా తీశారు.**
అ) పూర్వం ఆ) అపూపం ఇ) అబ్బురం ఈ) పరం

19. విద్యలేనివాడు వింత పశువు.

అ) పసువు ఆ) పసరం ఇ) కాసరం ఈ) అవసరం

20. భారతదేశాన్ని జంబూద్వీపం అని కూడా పిలిచేవారు.

అ) శాపం ఆ) పాపం ఇ) దీవి ఈ) దివ్వె

LEVEL-2 : SHINING STAR

## మరికొన్ని పదాలకు ప్రకృతి - వికృతులు :

| | ప్రకృతి | - | వికృతి | | ప్రకృతి | - | వికృతి |
|---|---|---|---|---|---|---|---|
| 21. | వీథి | - | వీది | 22. | ధర్మము | - | దమ్మము |
| 23. | యముడు | - | జముడు | 24. | దోషి | - | దోసి |
| 25. | చండికా | - | చండి | 26. | తంత్రం | - | తంతు |
| 27. | ఖండం | - | కండ/గండ్ర | 28. | సంభ్రమము | - | సంబరము |
| 29. | వైద్యులు | - | వెజ్జులు | 30. | ఆశ్చర్యం | - | అచ్చెరువు |
| 31. | మౌక్తికం/ముత్యము | - | ముత్తెము | 32. | నిద్ర | - | నిదుర |
| 33. | పద్యం | - | పద్దెం | 34. | పురము | - | ప్రోలు |
| 35. | నీరు | - | నీరము | 36. | దర్శనం | - | దరిసెనము |
| 37. | ఛాత్రుడు | - | చట్టు | 38. | ప్రకృతి | - | పగిది |
| 39. | భోగము | - | బోగము | 40. | పుణ్యం | - | పున్నెము |
| 41. | గర్వం | - | గరువము | 42. | భక్తి | - | బత్తి |
| 43. | స్థిరం | - | తిరము | 44. | ప్రాణం | - | పానం |
| 45. | నిజము | - | నిక్కము | 46. | గుణము | - | గొనము |
| 47. | భాష | - | బాస | 48. | నిద్ర | - | నిదుర |
| 49. | కవిత | - | కైత | | | | |

## ప్రశ్న 16(అ) : నానార్థాలు రాయడం

LEVEL-1 : RISING STAR

### గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి. 1 M

1. కాలు విలువను గుర్తించి మెలగాలి.
2. మిత్రునితో మంచిగా మెలగాలి.
3. మంచి చదువే అసలైన శ్రీ.
4. దేవతల గురువు బృహస్పతి.
5. ప్రహ్లాదునికి హరిభక్తి మెండు.
6. మామిడి ఫలములకు రాజు.
7. బంగారం ధర నానాటికీ పెరుగుతోంది.
8. రాముడు సూర్య వంశమునకు చెందినవాడు.
9. ముకురంలో మన ప్రతిబింబం కనిపిస్తుంది.
10. అర్థములు నిత్యములు కావు.

LEVEL-2 : SHINING STAR

**మరికొన్ని పదాలకు నానార్థ పదాలు రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 11. సంతానం | 12. ఛాయ | 13. శరము | 14. ధార | 15. వారి |
| 16. నెమ్మి | 17. మతి | 18. పెద్దలు | 19. అమృతం | 20. కోట |
| 21. పాలు | 22. కుంభం | 23. గగనం | 24. కులం | 25. అంబరం |

## ప్రశ్న 16(అ) : నానార్థాలు గుర్తించడం

LEVEL-1 : RISING STAR

**గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి.** 1 M

1. **సంసారం అనే సాగరాన్ని ఈదడం కష్టం.**
   అ) కాపురం, పుట్టుక   ఆ) నావ, తెడ్డు   ఇ) సముద్రం, నది   ఈ) లోకం, ప్రవాహం
2. **చెడ్డ గుణము పతనానికి దారి తీస్తుంది.**
   అ) గురువు, విందు   ఆ) రోగం, మందు   ఇ) స్వభావం, వింటినారి   ఈ) పొందు, విందు
3. **కొమ్మపైనున్న కోయిల కూసింది.**
   అ) స్త్రీ, పిల్ల   ఆ) స్త్రీ, చెట్టుకొమ్మ   ఇ) ఆట, మాట   ఈ) అమ్మ, బొమ్మ
4. **అన్నమయ్య పదకవితలు రాశాడు.**
   అ) పాట, మాట   ఆ) తోట, కాయ   ఇ) గేయం, పాట   ఈ) టాటా, తోట
5. **ఏనుగు తొండాన్ని కరం అంటారు.**
   అ) తొండం, చేయి   ఆ) తల, కల   ఇ) హస్తం, మస్తకం   ఈ) చేయి, కాలు

LEVEL-2 : SHINING STAR

**మరికొన్ని పదాలకు నానార్థ పదాలు రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 6. సాధనం | 7. శిఖరం | 8. యుక్తి | 9. మూలం | 10. దరి |
| 11. అరి | 12. వృద్ధి | 13. ఋతం | 14. కాడ | 15. తల్లి |
| 16. అఘం | 17. ఆశ్రమం | 18. రాజ్యం | 19. శాసనం | 20. అరుణం |

## ప్రశ్న 17(అ) : వ్యుత్పత్త్యర్థం రాయడం

LEVEL-1 : RISING STAR

**గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయుట** 1 M

1. కలువలకు మిత్రుడు భాస్కరుడు.
2. భుజగములలో త్రాచు ప్రమాదకరమైనది.
3. ఈశ్వరుని నివాసం కైలాసపర్వతం.
4. ఎండలకు పర్వతాలపైన నీహారం కరిగిపోయింది.
5. మద్యపానం మహాపాతకం.
6. వసంత కాలంలో పికములు మధురంగా కూస్తాయి.
7. ఇంద్రుని వాహనమైన హస్తి పేరు ఐరావతం.
8. సమస్త ప్రాణికోటిని భరించేది వసుధ.
9. హిమాలయాలలో ఎత్తైన నగము కలదు.
10. ఆకాశంలో దట్టమైన పయోధరములు వ్యాపించాయి.

## ప్రశ్న 17(ఆ) :వ్యుత్పత్త్యర్థం గుర్తించడం

### LEVEL-1 : RISING STAR

**గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించుట.** 1 M

1. **దేశాల మధ్య సమరం ప్రజలకు మంచిది కాదు.**
   అ) మరణంతో కూడినది - యుద్ధం
   ఆ) మరణం లేనిది - స్వర్గం
   ఇ) మరణం వరకూ పోరాడేది - యుద్ధం
   ఈ) మరణం కొరకు చేసేది - యుద్ధం
2. **ఆ పానీయం అమృతం వలె మధురంగా ఉంది.**
   అ) మరణం కోసం తాగేది - మందు
   ఆ) మరణం లేకుండా చేసేది - ఔషధం
   ఇ) మరణాన్ని పొందింపనిది - సుధ
   ఈ) మరణం కలిగించేది - సుర
3. **కాశీ నగరంలో విశ్వనాథుని ఆలయం వుంది.**
   అ) విశ్వం అంతా ఉన్నవాడు - విష్ణువు
   ఆ) విశ్వమునకు నాథుడు - శివుడు
   ఇ) విశ్వంలో ఉండేవి - నక్షత్రాలు
   ఈ) విశ్వమంతా వ్యాపించేది - కాంతి
4. **గురువులను గౌరవించాలి.**
   అ) అజ్ఞానాంధకారాన్ని తొలగించేవాడు - ఉపాధ్యాయుడు
   ఆ) అజ్ఞానాన్ని కలిగించేవాడు - రాక్షసుడు
   ఇ) గౌరవింపదగినవారు - తల్లిదండ్రులు
   ఈ) విజ్ఞానాన్ని అందించేవి - పుస్తకాలు
5. **కృష్ణదేవరాయల మంత్రి తిమ్మరుసు.**
   అ) మంత్రాంగం చేసేవాడు - సచివుడు
   ఆ) యంత్రాంగం చేసేది - ఆలోచన
   ఇ) మననం చేయునది - మంత్రం
   ఈ) మోక్షం కలిగించేది - ముక్తి
6. **వెంకటేశ్వరుని ఆలయం అచలంపై వుంది.**
   అ) చలింప వీలుకానిది - మేడ
   ఆ) చలింపజేసేది - గుట్ట
   ఇ) చలనము లేనిది - కొండ
   ఈ) చలనము కలది - పర్వతం
7. **శివాజీ కళ్యాణీ దుర్గమును జయించాడు.**
   అ) దుర్గాదేవి నివసించేది - గుడి
   ఆ) ప్రవేశించగలిగేది - అగడ్త
   ఇ) చెడుగా ప్రవేశించేది - ప్రహరి
   ఈ) సులభంగా ప్రవేశించడానికి వీలు కానిది - కోట
8. **అనసూయ గొప్ప పతివ్రత**
   అ) పతి కోసం వ్రతం చేసేది - కన్య
   ఆ) పతిని వ్రతంగా కలది - స్త్రీ
   ఇ) పతిని సేవించుటయే వ్రతంగా కలది - ఇల్లాలు
   ఈ) పతి చేత వ్రతం చేయించేది - వెలయాలు
9. **అనఘుడు మాత్రమే దైవసన్నిధికి అర్హుడు.**
   అ) పాపాలు చేసేవాడు - ద్రోహి
   ఆ) అఘములు (పాపములు) చేయనివాడు - పుణ్యాత్ముడు
   ఇ) అఘములతో అలరారేవాడు - పుణ్యుడు
   ఈ) అఘములతో దేవుని చేరేవాడు - దేవతలు
10. **పూర్వజన్మ సుకృతం వల్ల అతనికి వైభవం దక్కింది.**
    అ) మంచి కోసం చేసేది - మేలు
    ఆ) లెస్సగా చేయబడింది - పుణ్యం
    ఇ) మంచిగా చేయబడినది - పాపం
    ఈ) మంచివారు చేసేది - సంస్కారం

**మరికొన్ని పదాలకు వ్యుత్పత్త్యర్థాలు రాయండి.**

1. ధర్మం - జనుల చేత పూనబడునది - న్యాయం
2. బుధుడు - తెలివి కలిగినవాడు - బుద్ధిమంతుడు
3. జనని - బిడ్డలకు జన్మను ఇచ్చేది - తల్లి

| | | |
|---|---|---|
| 4. జామదగ్ని | – | జమదగ్ని కుమారుడు – పరశురాముడు |
| 5. పానీయం | – | తాగుటకు వీలైనది – నీరు |
| 6. ఆకాశం | – | దీనియందు సూర్యచంద్రుడు ప్రకాశించుతారు – నింగి |
| 7. పురోహితుడు | – | పురమునకు హితము కలిగించువాడు – బ్రాహ్మణుడు |
| 8. నృశంస్యుడు | – | నరులను పీడించువాడు – దుర్మార్గుడు |
| 9. భూరుహము | – | భూమి నుండి పుట్టినది – చెట్టు |
| 10. హర్మ్యము | – | మనస్సును హరించే శోభ కలిగినది – ధనవంతుని ఇల్లు |
| 11. హర్యక్షము | – | కపిలవర్ణము కలిగిన కన్నులు కలిగినది – సింహము |
| 12. సనాతనుడు | – | పురాణ పురుషుడు – భగవంతుడు |
| 13. ముకురం | – | అలంకరించుకోడానికి వీలైనది – అద్దం |

## ప్రశ్న 18 : జాతీయాన్ని గుర్తించడం

**LEVEL-1 : RISING STAR**

**ఇచ్చిన వాక్యంలో జాతీయాన్ని గుర్తించి విడిగా వ్రాయుట.** **2 M**

1. తనిఖీ అధికారి వెళ్ళిపోగానే అందరూ ఊపిరిపీల్చుకున్నారు.
2. గురువు శిక్షణలో విద్యార్థి సానబట్టిన వజ్రంలా మారాడు.
3. అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పలేక వాడు నేలచూపులు చూస్తున్నాడు.
4. యుద్ధంలో వెన్నుచూపడం పిరికివాని లక్షణం.
5. కుమారునిపై ప్రేమతో ఆ తండ్రి అంగలార్చాడు.
6. కవిత్వ రచన శ్రీనాథునికి ఉగ్గుపాలతో పెట్టిన విద్య.
7. రేఖాచిత్రాలు గీయడంలో బాపు చేయి తిరిగిన కళాకారుడు.
8. బాల్యం తొందరగా చేజారిపోయిందని పెద్దలు బాధపడతారు.
9. చిన్న కుటుంబం చీకుచింతాలేని కుటుంబం.
10. భారతీయ సాహిత్యానికి ఇతిహాసాలు మూలబీజాలు.
11. తరగతిలో వెనుకబెంచిలో విద్యార్థులు గుసగుసలాడుతున్నారు.
12. ఆ క్రీడాకారుని కీర్తి జాతీయస్థాయిలో మారుమ్రోగిపోయింది.
13. తనని నిందిస్తూ బంధువులు అన్నమాటలు అతని మనసులో ముల్లులా గుచ్చాయి.
14. పరీక్ష ఫలితాల కోసం విద్యార్థులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారు.
15. నా స్నేహితుడు లతామంగేష్కర్ పాటలంటే చెవికోసుకుంటాడు.
16. తల్లి తన బిడ్డల్ని కడుపులో పెట్టుకొని చూసుకొంటుంది.
17. చర్మం చెప్పులు కుట్టించి ఇచ్చినప్పటికీ అతని ఋణం తీరదని కిషోర్ అన్నాడు.

## ప్రశ్న 19 : జాతీయం - సందర్భం రాయడం

**LEVEL-1 : RISING STAR**

**ఇచ్చిన జాతీయాన్ని ఏ అర్థంలో / సందర్భంలో ఉపయోగిస్తారో వ్రాయుట.** **2 M**

1. చెవిటివాని ముందు శంఖం ఊదినట్లు
2. గతజలసేతుబంధనం
3. చెవినిల్లు కట్టుకొని పోరు
4. అగస్త్యభ్రాత
5. సుగ్రీవాజ్ఞ
6. శ్రీరామరక్ష
7. కబంధహస్తాలు
8. బూడిదలో పోసిన పన్నీరు
9. గుండెల్లో రాయిపడడం
10. అగ్నికి ఆజ్యం పోయడం
11. పిడుగుపాటు

## ప్రశ్న 20 : సంధులు విడదీయడం

**LEVEL-1 : RISING STAR**

### గీత గీసిన పదానికి సంధి విడదీయడం. 1 M

1. అక్రమాలపై ధ్వజమెత్తి పోరాడాలి.
2. దీపాలు వెలుగునిస్తాయి.
3. అరుణ ఏడేళ్ళు కష్టపడి ఉద్యోగం సాధించింది.
4. రవి నాకు విషయమంతా చెప్పాడు.
5. పేదలను ఆదుకొన్నవాడు ఎంతో పుణ్యాత్ముడు.
6. ఎప్పుడైనా
7. పండ్లమ్ముకొనుచు
8. సరసపుమాట
9. మానవాళి
10. నిజంబగు
11. కలదొక
12. నిష్ఠురోక్తులు
13. ఎవరన్నారు
14. కొలువైన
15. మూలంబైనది
16. దిగంతం
17. ప్రాణార్థములు
18. మహోత్కృష్ట
19. ప్రత్యేకం
20. వైరాగ్యపు పద్ధతి

**LEVEL-2 : SHINING STAR**

21. దీవులు గొన్న
22. చరాచర
23. సంవత్సరాలు
24. గుణాతీతుడు
25. అభ్యంతరం
26. అప్పులుకులు
27. వచోనియమం
28. పయోనిధి
29. వాడువోలె
30. ఒకింత
31. మృషయేని
32. రవ్వంత
33. సంకీర్తనాచార్యుడు
34. నట్టనడుమ
35. గెలిచినంత
36. కళ్ళెదుట
37. తదనంతరము
38. పరమాత్ముడు
39. వేల్పులనఘా
40. మనశ్శాంతి

## ప్రశ్న 21 : సంధులు-పదాలను కలిపి రాయడం

**LEVEL-1 : RISING STAR**

### సంధి పదాన్ని కలిపి రాయడం. 1 M

1. ధర్మ + ఆత్ముడు
2. ఏమి + ఐనది
3. అక్కడ + అక్కడ
4. కాళికా + అంబ
5. జ్ఞాన + అర్థంబు
6. విజ్ఞాన + ఉన్నతి
7. అభి + అంతరం
8. ఈ + మహాత్ముడు
9. ఆ + విప్రుడు
10. ఆ + పతివ్రత
11. ఏ + మెయిన్
12. పోదాము + అనుకుంటే
13. ఈ + కన్య
14. స్నానము + లు
15. జీవితము + అంతా

**LEVEL-2 : SHINING STAR**

16. ఆ + పలుకులు
17. దానంబు + చేయుట
18. ఏల + ఒకో
19. వాక్ + మయము
20. రాట్ + మహేంద్రవరం
21. జగత్ + నాథుడు
22. అప్ + మయము
23. జగత్ + నివేశ
24. దిక్ + మండలం
25. రాట్ + మణి
26. ఉన్నత + ఉన్నత
27. అతి + అంత
28. ఉత్తమము + ఐనది
29. స్వ + ఉత్కర్ష
30. వాక్ + ఈశుడు
31. అచ్ + అంతం
32. విరాట్ + రూపం
33. జగత్ + అంబ
34. తల్లి + తండ్రి
35. ఇన్ని + ఏళ్ళు
36. పుస్తకము+ లు

37. చిన్న + అప్పుడు 38. సాహిత్య + అభిమానం 39. భయము + పడు
40. సూత్రము + పట్టు 41. భంగము + పాటు 42. మరి + ఒక
43. అవమానము + పెట్టు 44. అప్పుడు + అప్పుడు 45. అవసరము + ఐన
46. తగిలిన + అంత 47. ఆదరము + మాట 48. నీలము + కండ్లు
49. మధురము + కావ్యం 50. అతను + ఎప్పటికి 51. యుద్ధ + ఉన్మాది
52. పరధన + అపేక్ష 53. సత్ + గతి 54. మహా + ఆత్ముడు
55. జగత్ + జనని

## ప్రశ్న 22 : సంధులు-సంధి పేరు గుర్తించడం

**LEVEL-1 : RISING STAR**

### గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించడం. 1 M

1. **వారికి <u>ఉన్నదేదో</u> వారు అనుభవిస్తారు.**
   అ) అత్వసంధి ఆ) ఇత్వసంధి ఇ) ఉత్వసంధి ఈ) గుణసంధి
2. **మా <u>కుటుంబమంతా</u> విహారయాత్రకు వెళ్ళాము.**
   అ) అత్వసంధి ఆ) ఇత్వసంధి ఇ) ఉత్వసంధి ఈ) ఏదీకాదు
3. **అందరూ సమిష్టిగా <u>కదిలినప్పుడు</u> సమస్యలుండవు.**
   అ) అత్వసంధి ఆ) ఇత్వసంధి ఇ) ఉత్వసంధి ఈ) యడాగమసంధి
4. **<u>దశాబ్దం</u> అంటే పది సంవత్సరాల కాలం.**
   అ) అత్వసంధి ఆ) సవర్ణదీర్ఘ సంధి ఇ) ఉత్వసంధి ఈ) గుణసంధి
5. **శ్రీరాముడు <u>ధీరోత్తముడు.</u>**
   అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) యణాదేశ సంధి ఇ) వృద్ధి సంధి ఈ) గుణసంధి

**LEVEL-2 : SHINING STAR**

6. వాగ్వాదం 7. సరసపుమాట 8. సజ్జనులు
9. ఒకింత 10. తపఃఫలము 11. అవ్వారి
12. కవటాకులు 13. ప్రత్యేకం 14. పాలుఁజేసి
15. ధ్వజమెత్తి 16. లతాళి 17. తపఃఫలం
18. ఆశీర్వాదము 19. దీపాలు 20. దిగంతం
21. కలదొక 22. ఎవరన్నారు 23. సైనికురాలు
24. నిష్ఠురోక్తులు 25. మనుజుడగునే 26. పూఁదేనె
27. ఎండుటాకు 28. అంతరంగం 29. సావకాశం
30. ఎవ్వాడు

## ప్రశ్నలు 23, 24 : సమాసాలు 1 + 1 = 2 M

**LEVEL-1 : RISING STAR**

### 1. ద్వంద్వ సమాసం :

1. ప్రతి సంతానం వారి <u>జననీజనకులను</u> దైవంగా భావించాలి. (గీత గీసిన సమాస పదానికి విగ్రహవాక్యం రాయండి.)

2. ఉద్యానవనం ఫలపుష్పములతో అందంగా ఉంది. (గీత గీసిన పదం ఏ సమాస పదమో గుర్తించండి.)
   అ) ద్విగు సమాసం ఆ) ద్వంద్వ సమాసం
   ఇ) షష్ఠీ తత్పురుష సమాసం ఈ) బహువ్రీహి సమాసం
3. వస్త్రభూషణములు 4. భక్ష్యభోజ్యములు 5. కాళ్ళుసేతులు
6. సమయ సందర్భములు 7. శౌర్యపరాక్రమములు 8. శక్తిసామర్థ్యాలు
9. సమతామమతలు 10. హితాహితులు 11. అర్థధర్మాలు
12. కలిమిలేములు 13. భార్యాభర్తలు 14. చరాచరములు

**2. ద్విగు సమాసం**

1. దసరాకు పదిరోజులు మా పాఠశాలకు సెలవులు ఇచ్చారు. (గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి.)
2. విశ్వనాథ వారి కీర్తి నాలుగు దిక్కులా ప్రసరించాయి. (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.)
3. రెండు నిమిషాలు 4. ఐదు నెలలు 5. ఏడు దిక్కులు
6. నూరు రూపాయలు

**3. విశేషణా పూర్వపద కర్మధారయ సమాసం :**

1. ధర్మపథము 2. సనాతన ధర్మం 3. చిన్న బిడ్డ
4. వింత చప్పుడు 5. ప్రసన్న వదనం 6. ఉత్తమ వక్త
7. ఘోరరణం 8. చిన్నపిల్ల 9. సుందరమేఘాలు
10. కుటిలబుద్ధి 11. చతురవృత్తి 12. పెఅకన్ను
13. దొడ్డ ప్రభువు 14. పసిపిల్లలు 15. చిరుదరహాసం
16. మధురభక్తి 17. సరసవర్తనం 18. ఉత్తమలక్షణం

**4. బహువ్రీహి సమాసం :**

1. ఆజానుబాహుడు 2. ముక్కంటి 3. చతుర్ముఖుడు
4. పద్మాక్షి 5. చక్రపాణి 6. దుష్టుడు

**LEVEL-2 : SHINING STAR**

**5. షష్ఠి తత్పురుష సమాసం :**

1. మానుషదేహం 2. సజ్జనసంగతి 3. శబ్దశక్తి
4. ప్రజాహితం 5. పాపఫలం 6. రాకాసిమూక
7. చేతిరాత 8. మేఘమాలికలు 9. అనురాగసారం
10. పిల్లల ప్రపంచం 11. దేశవైశాల్యాలు 12. లక్ష్యాధికారి
13. శత్రురాజ్యం 14. అర్థబలం 15. పరులసొమ్ము
16. మానవ ప్రయత్నం

**6. రూపక సమాసం :**

1. శోకవహ్ని 2. శౌర్యలక్ష్మి 3. దేహపంజరం
4. గగనకాంత 5. జ్ఞానదీపం 6. యుద్ధవ్యూహం
7. మరణ మృదంగం

**7. నఞ్ తత్పురుష సమాసం :**

1. అసాధరణం 2. అబద్ధం 3. అమాయకము
4. అనూహ్యం 5. అలోభము 6. అసహ్యం
7. అవివేకి

**8. అవ్యయీ భావ సమాసం :**

1. యథావిధి
2. ఆబాలగోపాలం
3. అనువర్షం
4. అనుకూలం
5. యథాశక్తి
6. ప్రతిమాసం
7. ప్రతిదినం
8. ఉపవనం
9. సకుటుంబం
10. నిష్కల్మషము

**9. పంచమీ తత్పురుష సమాసం :**

1. సభాకంపం

**10. చతుర్థీ తత్పురుష సమాసం :**

1. బ్రతుకుదెరువు
2. కార్యక్షేత్రము
3. తిండిగింజలు
4. పరధనాపేక్ష

**11. సప్తమీ తత్పురుష సమాసం :**

1. శుద్ధాంతకాంత
2. బాల్యమిత్రులు
3. కలని నక్క

**12. సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం :**

1. గులాబి పువ్వు
2. గుమ్మడికాయ

**13. విశేషణోభయపద కర్మధారయ సమాసం :**

1. మృదుమధురం
2. మధుర మంజులం

## ప్రశ్న 25 : ఆధునిక వచనం

**LEVEL-1 : RISING STAR**

**ఆధునిక వచనం :** **1 M**

1. ధర్మవ్యాధుండు కౌశికునితో యిట్లనియె. (ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని గుర్తించండి.)
   అ) ధర్మవ్యాధుడు కౌశికునితో ఇలా అన్నాడు.
   ఆ) ధర్మవ్యాధుండు ఇలా అన్నాడు కౌశికునితో
   ఇ) కౌశికునితో ధర్మవ్యాధుండు ఇట్లా అన్నాడు.
   ఈ) ఇట్లా అన్నాడు కౌశికునితో ధర్మవ్యాధుండు.
2. గృహంబునకు రమ్మని యతనిం దోడ్కొని రమ్మనియె.
3. ఇమ్మహాత్ముండు మనలన్ చూచు వేడ్క నిటవచ్చెనని చెప్పిన
4. బతివ్రతపనుపునంజేసి నీవు ధర్మజ్ఞానార్థంబు నా యున్న యెడకుం జనుదెంచితివి.
5. పనులననుసరించి ఫలములు చేకూరు.
6. సహజ శక్తి కలుగు సంస్కారులిలలోన.
7. శ్రమములోన బుట్టు సర్వంబు తానేను
8. సితజాతికి నీతి యటంచు నున్నదే
9. వాఁడ సూవె ధర్మాత్ముండు వసుధ మీద
10. కాపురుషుల మీద నిడకు కార్యభరంబుల్
11. దేశ వైశాల్యమర్థసిద్ధికి మూలము.
12. ఏడు దీవులుగొన్న సమృద్ధిలేదు.
13. వెల్తికుండ దాఁదొలకుఁచు నుండుగాని మరి దొల్కునె నిండు ఘటంబు
14. భావమెట్టులుండెఁబలుకట్టిదై యుండు
15. భూమిలోన బుట్టు భూసారమెల్లను.

## ప్రశ్న 26

**LEVEL-1 : RISING STAR**

**ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యము వ్రాయండి.** **1 M**

1. ఆ కప్పు ఖాళీగా ఉంది.
2. వానలు ఎక్కువగా పడ్డాయి.
3. ఆ చిత్రాన్ని చూసి అందరూ మెచ్చుకున్నారు.
4. నాటక ప్రదర్శన జరిగింది.
5. ఆలోచింపచేసే ప్రక్రియ నాటకం అని భావించారు.
6. నేను క్రికెట్ ఎక్కువగా ఆడతాను.
7. రేపు మా ప్రాంతంలో వర్షం రావచ్చు.
8. రాజు ఈ పోటీలకు తప్పక వస్తాడు.
9. విద్యార్థులంతా మైదానంలో ఆడుకుంటున్నారు.
10. శ్రీరామ్ పుస్తకాలు బాగా చదువుతాడు.
11. ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా కాసాయి.
12. దేశంలో పేదరిక నిర్మూలన పథకాలు అమలు చేస్తున్నారు.
13. అమృత ఉదయం త్వరగా నిద్ర లేస్తుంది.
14. ఈ కలలు నన్ను కలవరపెడుతున్నాయి.
15. జీవని ఎన్నో చిత్రాలు గీసింది.
16. సరిత కవిత్వము వ్రాయగలదు.

## ప్రశ్న 27

**LEVEL-1 : RISING STAR**

**ఈ కింది వాటిలో క్రియా పదాన్ని గుర్తించండి.** **1 M**

1. **కింది వాటిలో శత్రర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) వెళ్ళి ఆ) వెళుతూ ఇ) వెళ్ళినా ఈ) వెళ్తే
2. **కింది వాటిలో క్త్వార్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) చేసినా ఆ) చేస్తూ ఇ) చేసి ఈ) చేస్తే
3. **కింది వాటిలో అప్యర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) విని ఆ) వినినా ఇ) వింటే ఈ) వింటూ
4. **కింది వాటిలో చేదర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) చదువుతూ ఆ) చదివితే ఇ) చదివినా ఈ) చదివి
5. **కింది వాటిలో క్త్వార్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) ఆడి ఆ) ఆడుతూ ఇ) ఆడితే ఈ) ఆడినా
6. **కింది వాటిలో శత్రర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) వ్రాసి ఆ) వ్రాస్తూ ఇ) వ్రాస్తే ఈ) వ్రాసినా
7. **కింది వాటిలో చేదర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) మాట్లాడి ఆ) మాట్లాడుతూ ఇ) మాట్లాడితే ఈ) మాట్లాడినా

8. **కింది వాటిలో అప్యర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) తిని ఆ) తింటూ ఇ) తింటే ఈ) తినినా
9. **కింది వాటిలో శత్రర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) పడి ఆ) పడినా ఇ) పడుతూ ఈ) పడితే
10. **కింది వాటిలో క్త్వార్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) వెళ్ళి ఆ) వెళితే ఇ) వెళ్ళక ఈ) వెళ్ళినా
11. **కింది వాటిలో శత్రర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) విని ఆ) వినక ఇ) వింటూ ఈ) వింటే
12. **కింది వాటిలో చేదర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) చెప్తే ఆ) చెప్పి ఇ) చెప్తూ ఈ) చెప్పినా
13. **కింది వాటిలో అప్యర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) కదిలి ఆ) కదిలినా ఇ) కదలక ఈ) కదులుతూ
14. **కింది వాటిలో శత్రర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**
   అ) వివరిస్తూ ఆ) వివరించి ఇ) వివరించక ఈ) వివరించినా

## ప్రశ్న 28 : సంశ్లిష్ట వాక్యం

**LEVEL-1 : RISING STAR**

**సామాన్య వాక్యాలను సంశ్లిష్టగా మార్చి రాయండి.** 1 M

1. రేష్మ ఆసుపత్రికి వెళ్ళింది. రేష్మ పరీక్షలు చేయించుకుంది.
2. విశ్వనాథం జీవని ఇంటికి వచ్చాడు. విశ్వనాథం జీవనికి సహాయం చేశాడు.
3. పిల్లలందరూ ఒక చోట చేరారు. పిల్లలందరూ బొమ్మలతో ఆడుకుంటున్నారు.
4. ఆమె పాపకు చేయూత నిచ్చింది. ఆమె పాపను చక్కగా పెంచింది.
5. జీవని చిత్రాలెన్నో గీసింది. జీవని ప్రథమ బహుమతి పొందింది.

## ప్రశ్న 29 : కర్మణి వాక్యం

**LEVEL-1 : RISING STAR**

**కర్తరి నుండి కర్మణిగా మార్చి రాయడం.** 1 M

1. ఎల్లమ్మ పండ్లను అమ్మింది.
2. ఆమె బిడ్డను చదివించింది.
3. డాక్టర్ వైద్యం చేశాడు.
4. అతడు కండక్టర్ ఉద్యోగం చేశాడు.
5. వారు పిల్లవాడిని కాపాడారు.

## ప్రశ్న 30 : ప్రత్యక్ష వాక్యాలు 1 M

**LEVEL-1 : RISING STAR**

1. "నువ్వింకా చిన్న పిల్లాడివి" అని నాన్న అన్నాడు.
2. "నేను రాను" అని రవి రాజుతో అన్నాడు.

3. "వ్యక్తికి బహువచనం శక్తి" అని అన్నాడు శ్రీశ్రీ.
4. కోడి "కొక్కొరోకో" అని కూస్తుంది.
5. "నీవు ఎక్కదలచిన ట్రైను జీవితకాలం లేటు" అని ఆరుద్ర అన్నాడు.
6. "నేను రేపు వస్తాను" అని రాము అన్నాడు.
7. "నా పుస్తకాలు, కాగితాలు ఏవి ? ఎక్కడ పెట్టారు" అని అంబేద్కర్ కేకలు వేశాడు.
8. "నాకు పుస్తకాలు చదవడం అంటే చాలా ఇష్టం" అని వివేకానందుడు అనేవాడు.

## ప్రశ్న 31 : సామాన్య వాక్యములు

1 M

### LEVEL-1 : RISING STAR

1. అతడికి మంచి జరుగుగాక !
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.
2. నేను వేదిక మీద ఎలా ప్రవర్తించాను ?
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.
3. పాపాయి నడవగలదు.
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.
4. పిల్లలూ ! మీరందరూ ఆడుకోవచ్చు.
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.
5. అలవాటును అదుపులో పెట్టుకోండి.
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.
6. నీవు ఇటువైపు రావద్దు.
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.

## ప్రశ్న 32

1 M

### LEVEL-1 : RISING STAR

**1. ఎల్లమ్మ ఆ పని చేయగలదు.**
**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.**

అ) విధ్యర్థక వాక్యం  ఆ) సామర్థ్యార్థక వాక్యం
ఇ) అనుమత్యర్థక వాక్యం  ఈ) సందేహార్థక వాక్యం

**2. మీరు మా ఇంటికి రావచ్చు.**
**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.**

అ) అనుమత్యర్థక వాక్యం  ఆ) నిషేధార్థక వాక్యం
ఇ) సందేహార్థక వాక్యం  ఈ) ఆశ్చర్యార్థక వాక్యం

**3. అలవాటును అదుపులో పెట్టుకోండి.**
**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.**

అ) నిశ్చయార్థక వాక్యం  ఆ) నిషేధార్థక వాక్యం
ఇ) విధ్యర్థక వాక్యం  ఈ) హేత్వర్థక వాక్యం

**4. వాన వస్తుందో ! రాదో !**

**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.**

అ) ఆశ్చర్యార్థక వాక్యం ఆ) సందేహార్థక వాక్యం

ఇ) విధ్యర్థక వాక్యం ఈ) ప్రశ్నార్థక వాక్యం

**5. ఆహా ! ఆ చిత్రం ఎంత బాగుందో !**

**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.**

అ) సందేహార్థక వాక్యం ఆ) ఆశ్చర్యార్థక వాక్యం

ఇ) నిశ్చయార్థక వాక్యం ఈ) విధ్యర్థక వాక్యం

## ప్రశ్న 33

1 M

### LEVEL-1 : RISING STAR

1. వర్షాలు కురవక పంటలు పండలేదు.
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.
2. సభలో మాట్లాడడానికి భయపడేవాళ్ళు పిరికివాళ్ళా ?
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.
3. పది రోజులుగా నీవు ఎక్కడికి వెళ్ళావు ?
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.
4. అందరూ బడికి వెళ్ళండి.
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.
5. ముందు మాట్లాడిన వక్త అభిమానులు శ్రోతల్లో ఉండవచ్చునేమో.
   ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.

### LEVEL-2 : SHINING STAR

**ఇవి ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.**

6. వాన కురిస్తే పంటలు పండుతాయి.
7. బాగా చదివితే మంచి మార్కులు వస్తాయి.
8. నేను డబ్బు సంపాదిస్తే నీకు సహాయం చేస్తాను.
9. శివాజీ నడుస్తూ సభలోకి వచ్చాడు.
10. ఆమె పాడుతూ నాట్యం చేస్తుంది.
11. స్వాతి అన్నం తింటూ చదువుతున్నది.
12. నేను సరిగ్గా చదవక పరీక్ష పాస్ కాలేదు.
13. తుఫాను వలన ప్రజలు ఇబ్బంది పడ్డారు.
14. ఆకలి లేకపోవడం చేత నేను ఏమీ తినలేదు.

# MODEL PAPERS

# 100 Days Action Plan Examinations - 2025-26

## TELUGU (First Language)

### తెలుగు (ప్రథమ భాష)

### మాదిరి ప్రశ్న పత్రము (1) - 2025-26

**సమయం : 3 గం. 15 ని॥** **గరిష్ఠ మార్కులు : 100**

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలుంటాయి.
2. ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

## విభాగం - I

### *I.* అవగాహన - ప్రతిస్పందన (24 మార్కులు)

**కింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 మా.**

1. ఏ నిమ్మెయి నుత్తమ వి
   జ్ఞానోన్నతి వడయుటకు నిజం బగు మూలం
   బైనది గలదొక ధర్మము
   భూనుత ! యది నీకు దృష్టముగ నెఱిఁగింతున్.

ప్రశ్నలు :

అ) పై పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?

ఆ) పై పద్యంలో భూనుత అని ఎవరిని సంబోధించారు ?

ఇ) ధర్మవ్యాధుడు కౌశికునికి ఏమి తెలియజేస్తానన్నాడు ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**(లేదా)**

సత్య శీల ధర్మ సంస్థాపనార్థమై
యుగయుగాల పుట్టు వొందు చుంద్రు
సహజ శక్తి గలుగు సంస్కారు లిలలోన
కాళికాంబ ! హంస ! కాళికాంబ !

ప్రశ్నలు :

ఉ) సంస్కారులు ఎందుకు జన్మిస్తారు ?

ఊ) సహజ శక్తి కలిగిన వారు ఎవరు ?

ఋ) పై పద్యంలో మకుటం ఏది ?

ౠ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 మా.**

"ఎందుకు ఎల్లమ్మా ఏడుస్తావన్నా" ఇంకేమనాలో తోచక. ఎందుకేందమ్మా ?..., వాడికేం బుద్ధి పుట్టేనో ఇంటికి రావడమే సాలుకొనే, ఏం తినాలో తెలీకపోయె. మా అమ్మ కాడికి పోదామనుకుంటే వాళ్లకి జరిగేదే కష్టంగా ఉండె. మా అత్తని కూడా నేనే సాకాల్సి వచ్చె. ఏ పని చెయ్యాలో తెలవకపోయె, కూలికి పోదామంటే కడుపులో బిడ్డ వుండే. వంగి లేవడం కష్టంగా వుండె. అప్పుడు మాగేర్లో చానామంది పండ్లమ్ముకునే బతుకుతుండ్రి. వాళ్లలో పడి ఇట్లా చిన్నగా పండ్లమ్మబడ్తి. అట్లే పెద్దోడు పుట్టె. మళ్లీ పక్కూర్లో వున్నాడంటే బతిమిలాడి పిలసకొస్తి, కొద్దికాలం వుండె. మళ్ళీ ఏమొచ్చనో ఏమో మళ్లీ పాయ. ఇట్లేనమ్మా సంకలో బిడ్డ, కడుపులో బిడ్డ. నెత్తిన గంప పెట్టుకోని ఈదీదీ తిరిగి పిల్లల్ని సాకితి. ఇట్లె ఇన్నేళ్లూ యీ బతుకీడిస్తి, పిల్లకాయలకి పనిచేసే వయసొచ్చె. ఏదో పనికిపోయి బతుకుతార్లే అనుకుంటి. ఇద్దో ఇట్లా వచ్చి పడే ఆపద. ఏం చేయాలో అర్థంకాలేదమ్మా !.

ప్రశ్నలు :

అ) పై గద్యంలో ఏడుస్తున్నది ఎవరు ?

ఆ) ఎల్లమ్మ తన గతాన్ని గురించి ఎవరికి చెబుతుంది ?

ఇ) ఎల్లమ్మ తన జీవనాన్ని ఎలా సాగిస్తుంది ?

ఈ) పేరా ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**3. రామాయణం నుండి ఇచ్చిన కింది సంఘటనలను ఏయే కాండలకు చెందినవో రాయండి.** **8 మా.**

అ) రావణ కుమారుడైన అతికాయుడు లక్ష్మణుని బ్రహ్మాస్త్రానికి బలైనాడు.

ఆ) శ్రీరాముని అనుమతి తీసుకుని కబంధుడు స్వర్గానికి వెళ్ళాడు.

ఇ) సుగ్రీవుని ఆనతి మీద రామలక్ష్మణులు ఉన్న చోటికి వెళ్ళాడు హనుమంతుడు.

ఈ) విశ్వామిత్రుని వెంట ధనుర్ధారియై రాముడు నడుస్తున్నాడు.

## విభాగం - II

### *II.* వ్యక్తీకరణ - సృజనాత్మకత (44 మార్కులు)

**ఈ కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

4. సాహితీ సమరాంగణ సార్వభౌముడు 'శ్రీ కృష్ణ దేవరాయలు' గురించి రాయండి.

5. 'కన్యాశుల్కం' పాఠం నేపథ్యాన్ని రాయండి.

6. 'విశ్వామిత్రుడు' - పాత్ర స్వభావాన్ని వివరించండి.

**ఈ కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాల్లో జవాబులు రాయండి.** **4 × 8 = 32**

7. జలియన్ వాలాబాగ్ దురంతాన్ని వివరించండి.

**(లేదా)**

యుద్ధాలను నివారించడానికి, శాంతిని నెలకొల్పడానికి ఏం చేయాలి ?

8. మంచి వక్తగా ఎదగాలంటే ఏం చేయాలి ?

**(లేదా)**

జీవని పాఠం ఆధారంగా మీరు గ్రహించిన విషయాలను మీ సొంతమాటల్లో రాయండి.

9. సీతాపహరణం గురించి వివరించండి.

**(లేదా)**

రామాయణంలోని మానవ సంబంధాలను గురించి రాయండి.

10. "పరితపిస్తున్న పర్యావరణం – ప్రకృతిని కాపాడుకోవలసిన తరుణం" ఈ అంశంపై ప్రసంగ వ్యాసాన్ని రాయండి.

**(లేదా)**

అన్నమయ్య ఆరాధనోత్సవాలను గురించి తెలుపుతూ గోడపత్రికను తయారు చేయండి.

## విభాగం - III

***III.* భాషాంశాలు (32 మార్కులు)**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

11. సంసార సాగరాన్ని ఈదడం కష్టం

(పై వాక్యంలో అలంకారాన్ని గుర్తించి, పేరు, లక్షణం రాయండి) 2 మా.

12. జలియనువాలా బాగ్‌లో జనుల జంపిన రక్తము వర్షపాతముం

(గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి, పద్యం పేరు రాయండి) 2 మా.

13. అ) తులువలతో స్నేహం మంచిది కాదు.

(గీత గీసిన పదానికి అర్థం రాయండి) 1 మా.

ఆ) అతిథికి ఏ వెలితి లేకుండా చూసుకోవాలి.

(గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) లోటు ఆ) వసతి ఇ) ఆహారం ఈ) ఎక్కువ

14. అ) పిల్లలు భుజగమును చూసి పారిపోయారు.

(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి) 1 మా.

ఆ) ఉదకమును పొదుపుగా వాడాలి.

(గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) పాలు, నీరు ఆ) పాలు, తేనె ఇ) నీరు, జలము ఈ) దధి, పెరుగు

15. అ) రామయ్య తన బొట్టెతో మాట్లాడుతున్నాడు.

(గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి.) 1 మా.

ఆ) మూర్ఖుడు మంచి మాటలను వినడు.

(గీత గీసిన పదానికి సరైన వికృతి పదం గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) మొదలు ఆ) మోవి ఇ) మెయిలు ఈ) మొరకు

16. అ) అందరకి శ్రీ హరే అంతరాత్మ.

(గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి) 1 మా.

ఆ) గజములు పొలాల్లో గుంపులుగా తిరుగుతున్నాయి.

(గీత గీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) ఏనుగు, సింహం ఆ) ఏనుగు, మూడడుగుల కొలత

ఇ) ఏనుగు, కుక్క ఈ) కరి, గజము

17. అ) దేవతలు అమృతాన్ని సేవించారు.

(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి) 1 మా.

ఆ) జనని - జన్మభూమి స్వర్గం కంటే మిన్న.

(గీత గీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) జనంలో ఉండేది (వార్త) ఆ) జనమంతా చూసేది (ఆకాశం)

ఇ) జన్మను ఇచ్చునది (తల్లి) ఈ) జన్మ లేనిది (మోక్షం)

18. న్యాయవాది అడిగిన ప్రశ్నలకు అధికారి తెల్లముఖం వేశాడు.

(వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి) 2 మా.

19. చెవిటివాని చెవిలో శంఖం ఊదినట్లు - ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. 2 మా.

**ఈ కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 14 X 1 = 14 మా.**

20. రంతిదేవుడు పుణ్యాత్ముడు.

(గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి) 1 మా.

21. మనుజుడు + అగునే - (సంధి పదాలను కలిపి రాయండి) 1 మా.

22. ఎవరి ప్రత్యేకత వారిది.

(గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) యణాదేశ సంధి ఇ) గుణ సంధి ఈ) విసర్గ సంధి

23. అతిథులు ధరించిన వస్త్రభూషణములు మనోహరముగా ఉన్నవి.

(గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి) 1 మా.

24. అమ్మా నాన్నలు చిన్నబిడ్డను గారాబంగా పెంచారు.

(గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) రూపక సమాసం ఆ) ద్విగు సమాసం

ఇ) ద్వంద్వ సమాసం ఈ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

25. కాపురుషుల మీద నిడకు కార్యభరంబుల్

(ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) కాపురుషుల మీద కార్యభారంబు ఉంచు ఆ) కాపురుషుల మీద కార్యభరంబు ఉంచవద్దు

ఇ) చెడ్డవారికి కార్యభారాన్ని అప్పగించవద్దు. ఈ) చెడ్డవారికి కార్యభారాన్ని అప్పగించాలి.

26. నాటక ప్రదర్శన జరిగింది. (ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి) 1 మా.

27. కింది వాటిలో చేదర్థక క్రియా పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1 మా.

అ) విని ఆ) వింటే ఇ) వినలేదు ఈ) వింటూ

28. రేష్మ ఆస్పత్రికి వెళ్ళింది. రేష్మ పరీక్షలు చేయించుకుంది.

(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయండి) 1 మా.

29. అతడు కండక్టరు ఉద్యోగం చేశాడు.

(ఈ వాక్యానికి సరైన కర్మణి వాక్యాన్ని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) అతడు కండక్టరు ఉద్యోగం చేయబడ్డాడు. ఆ) అతనిచే కండక్టరు ఉద్యోగం చేశాడు.

ఇ) అతనిచే కండక్టరు ఉద్యోగం చేయబడింది. ఈ) అతడు కండక్టరు అయ్యాడు.

30. కోడి "కొక్కొరోకో" అని కూస్తుంది.

(పై ప్రత్యక్ష కథనాన్ని, పరోక్ష కథనంగా మార్చి రాయండి) 1 మా.

31. అయ్యో ! అలా జరిగిందా !

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి) 1 మా.

32. పాపాయి నడువగలదు.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) విధ్యర్థకం ఆ) సామర్థ్యార్థకం

ఇ) నిషేధార్థకం ఈ) ప్రశ్నార్థకం

33. మీరు ఇటువైపు రావద్దు.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి) 1 మా.

- - - - -

# 100 Days Action Plan Examinations - 2025-26

## TELUGU (First Language)

### తెలుగు (ప్రథమ భాష)

### మాదిరి ప్రశ్న పత్రము (2) - 2025-26

**సమయం : 3 గం. 15 ని॥** **గరిష్ఠ మార్కులు : 100**

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలుంటాయి.
2. ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

## విభాగం - I

### I. అవగాహన - ప్రతిస్పందన (24 మార్కులు)

**కింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 మా.**

1. జనని జనకుఁడు సద్గురుఁడ నలుఁ దాత్ముఁ
దనఁగ నియ్యేవురును నే గృహస్థుచేత
సుగతివాంఛఁ బ్రసాదితు లగుదు రట్టి
వాఁడ సూవె ధర్మాత్ముండు వసుధమీఁద

ప్రశ్నలు :

అ) పై పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?

ఆ) గృహస్థుడు ఎవరెవరిని పూజించాలి ?

ఇ) ఎవరిని ధర్మాత్ముడని అంటారు ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**(లేదా)**

మాతృభాషయందు మాతృదేశమునందు
మమత లేనివాఁడు మనుజుఁడగునె ?
తగని మమతయుండు మృగ పక్షిజాతికిఁ
గూడఁ దెలియలేవె కుప్పుసామి!

ప్రశ్నలు :

ఉ) ప్రతి వ్యక్తి వేటిపై అభిమానం కలిగి ఉండాలి ?

ఊ) మృగపక్షి జాతి కూడా దేనిని కలిగి ఉంటుంది ?

ఋ) పై పద్యంలో మకుటం ఏది ?

ౠ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 మా.**

ఎంతో ఆత్మీయంగా, సన్నిహితంగా కలిసి మెలసి వున్న చిన్ననాటి మిత్రులు నలుగురిలో ఒకరిని కాలం కాటేసింది. ముగ్గురు మిగిలారు. నాతో పాటు నలుగురం. ఎప్పుడోగాని మేం కలుసుకోం. కాని కలుసుకున్నప్పుడు మాత్రం మళ్ళీ చిన్నపిల్లలమైపోయి చాలా స్వచ్ఛమైన మనసుతో, నిష్కల్మషమైన చూపులతో, ఆత్మీయతతో, అభిమానంతో ఒకరి హృదయాల్లో ఒకరం ఒదిగిపోతాం. ఈ మధ్యకాలంలో ఏర్పడిన అభిప్రాయభేదాలు కాని, అంతరాలు కాని మాకు అడ్డుగా నిలవ్వు. ఒకరి లోపాల్ని ఒకరం తేలిగ్గా క్షమించుకోగలుగుతాం. ఎందుకోగాని ఆ తర్వాత ఏర్పడిన స్నేహాల్లో ఇది కనిపించడం లేదు. ఒకరికొకరం ఎంత సన్నిహితంగా వచ్చినా, ఒకరికి ఒకరం ఆప్యాయతల్ని ఎంతగా యిచ్చి పుచ్చుకుంటున్నా ఒకరి లోపాలు ఒకరికి గోరంతలు కొండంతలుగా అనిపించడమూ, ఒకర్ని ఒకరం తేలిగ్గా క్షమించలేకపోవడమూ గమనించాను.

ప్రశ్నలు :

అ) 'కాలం కాటేయడం' అంటే ఏమిటి ?

ఆ) రచయిత చిన్ననాటి మిత్రులు మొత్తం ఎంతమంది ?

ఇ) స్నేహానికి ఏవి అడ్డుగా నిలువకూడదు ?

ఈ) పై పేరా ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**3. రామాయణం నుండి ఇచ్చిన కింది సంఘటనలను ఏయే కాండలకు చెందినవో రాయండి.** **8 మా.**

అ) జటాయువు రావణుని ఎదిరించాడు.

ఆ) భరతుడు శ్రీరాముని పాదుకలకు పట్టాభిషేకం చేశాడు.

ఇ) దారిలో అందరూ మధువనంలోనికి వెళ్లారు.

ఈ) శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులయ్యారు.

## విభాగం - II

### *II.* వ్యక్తీకరణ - సృజనాత్మకత (44 మార్కులు)

**ఈ కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

4. యుద్ధ విజేత శ్రీ నేతల ప్రతాప్ కుమార్ గురించి తెలియజేయండి.
5. 'వ్యాసం' ప్రక్రియను రాయండి.
6. 'త్రిజట' – పాత్ర స్వభావాన్ని వివరించండి.

**ఈ కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాల్లో జవాబులు రాయండి.** **4 × 8 = 32**

7. ఐకమత్యాన్ని గురించి ఏవి ఎలా బోధిస్తున్నాయో రాయండి.

**(లేదా)**

అనుచరులు ఎన్ని రకాలుగా ఉంటారు, వారి స్వభావాలను విశ్లేషించండి.

8. ఎల్లమ్మ - రచయిత్రి అనుబంధం గురించి రాయండి.

**(లేదా)**

పరనింద, పరధనాపేక్ష, సేవ, కులమతాలు, ఆత్మ పరిశీలనలను గురించి వ్యాఖ్యానించండి.

9. రామాయణం ఆధారంగా విశ్వామిత్రుడు ఉత్తమ గురువు అని నిరూపించండి.

**(లేదా)**

సీతాన్వేషణ వృత్తాంతం రాయండి.

10. కన్యాశుల్కం పాఠాన్ని సొంతమాటల్లో కథగా మార్చి రాయండి.

**(లేదా)**

యుద్ధాల వలన వచ్చే నష్టాలను, శాంతి వలన చేకూరే ప్రయోజనాలను పట్టిక రూపంలో రాయండి.

## విభాగం - III

### *III.* భాషాంశాలు (32 మార్కులు)

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

11. నేడు ధర ధర బాగా పెరిగిపోతుంది.

(పై వాక్యంలో అలంకారాన్ని గుర్తించి, పేరు, లక్షణం రాయండి) 2 మా.

12. తెలివి యొకింత లేని యెడ దృప్తుడనై కరిభంగి సర్వమున్

(గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి, పద్యం పేరు రాయండి) 2 మా.

13. అ) కానలలో క్రూర మృగాలుంటాయి.

(గీత గీసిన పదానికి అర్థం రాయండి) 1 మా.

ఆ) హితులు మన జీవితాన్ని ప్రభావితం చేస్తారు.

(గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) చెడుకోరేవారు ఆ) మంచికోరేవారు

ఇ) ధైర్యవంతులు ఈ) పిరికివారు

14. అ) హరి కీర్తనలతో భక్తులు తరించారు.

(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి) 1 మా.

ఆ) నేటి కాలంలో లేఖ రాయడం కనిపించుటలేదు.

(గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) వ్యాసం, సమాధానం ఆ) జాబు, ఉత్తరం

ఇ) నివేదిక, అర్జీ ఈ) వినతిపత్రం, విన్నపం

15. అ) రామలక్ష్మణులు విశ్వామిత్రుని జన్నమును రక్షించారు.

(గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి) 1 మా.

ఆ) మానవత్వం లేని విజ్ఞానం వ్యర్థం.

(గీత గీసిన పదానికి సరైన వికృతి పదం గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) విన్నాణం ఆ) ఎరుక ఇ) వికారం ఈ) తెలివి

16. అ) మామిడి ఫలములకు రాజు.

(గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి) 1 మా.

ఆ) రాజ్యంలో సమపాలు కావాలని పాండవులు అడిగారు.

(గీత గీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) క్షీరము, దధి ఆ) భాగము, క్షీరము

ఇ) పాలు, నీళ్ళు ఈ) పాలు, క్షీరము

17. అ) ఈశ్వరుని నివాసం కైలాసం.

(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి) 1 మా.

ఆ) రాయలవారి మంత్రి తిమ్మరుసు.

(గీత గీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) మంత్రాంగం చేసేవాడు (సచివుడు) ఆ) యంత్రాంగం చేసేది (ఆలోచన)

ఇ) మననం చేయునది (మంత్రం) ఈ) మోక్షం కలిగించునది (ముక్తి)

18. భారతీయ సాహిత్యానికి ఇతిహాసాలు మూలబీజాలు.

(వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి) 2 మా.

19. గతజలసేతుబంధనం – ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. 2 మా.

**ఈ కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 14 X 1 = 14 మా.**

20. అరుణ ఏడేళ్ళు కష్టపడి ఉద్యోగాన్ని సంపాదించింది.

(గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి) 1 మా.

21. ధర్మ + ఆత్ముడు – (సంధి పదాలను కలిపి రాయండి) 1 మా.

22. దుష్టులతో సరసపుమాటలు ఆడరాదు.

(గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) పుంప్వాదేశ సంధి ఇ) గుణ సంధి ఈ) త్రిక సంధి

23. రోదసీ యాత్ర అసాధారణం.

(గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి) 1 మా.

24. చరాచర జగత్తుకు భగవంతుడే కర్త.

(గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) రూపక సమాసం ఆ) ద్విగు సమాసం

ఇ) ద్వంద్వ సమాసం ఈ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

25. గృహంబునకు రమ్మని యతనిం దోడ్కొని చనియె.

(ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) గృహమునకు రమ్మని అతనిని తోడ్కొని వెళ్లాడు. ఆ) ఇంటికి రమ్మని అతనిని తీసుకొని వెళ్ళాడు.

ఇ) గృహంబునకు రమ్మని అతనిని తీసుకువెళ్ళాడు. ఈ) ఇంటికి రమ్మని అతనిని తోడుకొని వెళ్ళాడు.

26. రాజు ఈ పోటీలకు తప్పక వస్తాడు. 1 మా.

(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి)

27. కింది వాటిలో క్త్వార్థక క్రియా పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1 మా.

అ) చేసిన ఆ) చేస్తూ ఇ) చేసి ఈ) చేస్తే

28. అమ్మ ఇంటిపని పూర్తి చేసింది. అమ్మ నిద్రపోయింది.

(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయండి) 1 మా.

29. వారు పిల్లవాడిని కాపాడారు.

(ఈ వాక్యానికి సరైన కర్మణి వాక్యాన్ని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) వారు పిల్లవాడి చేత కాపాడబడ్డారు. ఆ) వారి చేత పిల్లవాడు కాపాడాడు.

ఇ) వారు పిల్లవాడిని కాపాడబడ్డారు. ఈ) వారి చేత పిల్లవాడు కాపాడబడ్డాడు.

30. “నేను వేదిక మీద ఎలా ప్రవర్తించాను” అని రాజు అడిగాడు.

(పై ప్రత్యక్ష కథనాన్ని, పరోక్ష కథనంగా మార్చి రాయండి) 1 మా.

31. హనుమంతుడు సముద్రాన్ని దాటగలడు.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి) 1 మా.

32. సభలో మాట్లాడటానికి భయపడే వాళ్ళు పిరికి వాళ్ళా ?

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) విధ్యర్థకం ఆ) ప్రశ్నార్థకం

ఇ) నిషేధార్థకం ఈ) సామర్థ్యార్థకం

33. మీకు శుభం కలుగుగాక.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి) 1 మా.

- - - - -

# 100 Days Action Plan Examinations - 2025-26

## TELUGU (First Language)

### తెలుగు (ప్రథమ భాష)

### మాదిరి ప్రశ్న పత్రము (3) - 2025-26

**సమయం : 3 గం. 15 ని॥** **గరిష్ఠ మార్కులు : 100**

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలుంటాయి.
2. ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

## విభాగం - I

### *I.* అవగాహన - ప్రతిస్పందన (24 మార్కులు)

**కింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 మా.**

1. ఇది కాదదియను, నదికా
దిది యను, నిది యదియు వదలి యెదియో వదరున్
వదలని ముదములఁ బొదలగ
నదవదపడి చెదరి యెడఁద హరిహరనాథా !

ప్రశ్నలు :

అ) మనసుకు ఏమి కావాలనిపిస్తుంది ?

ఆ) మనసు ఎందుకు కలత పడుతుంది ?

ఇ) పై పద్యంలోని మకుటం ఏమిటి ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

(లేదా)

కన్నొకటి నిద్రవోఁ బెఱకంట జాగ
రంబు గావించు భూరుహాగ్రంబు మీఁది
యచ్ఛభల్లంబుగతి భోగ మనుభవించు
నెడను బహిరంతరరులపై దృష్టివలయు

ప్రశ్నలు :

ఉ) రాజు ఎలా మెలగాలి ?

ఊ) ఎలుగుబంటి చెట్టుపై ఎలా పడుకుని ఉంటుంది ?

ఋ) రాజులు ఎవరిపై దృష్టి పెట్టాలి ?

ౠ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8 మా.**

పరధనాపేక్ష పనికిరాదు అన్నారు అన్నమయ్య. ఈనాడు సమాజంలో ఎందరినో చూస్తున్నాము. సులభ ధనం కావాలి. కష్టం లేకుండా ధనం సంక్రమించాలి. ప్రాణాపాయముంటే ఉండవచ్చుగాక. అయినా కొందరు దోపిడీ మూలంగా సంపాదిస్తున్నారు. ఇది మంచిది కాదు. నిందలపాలు కాకుండా జీవించడం ఉత్తమ లక్షణం. కానీ ఒక్కోసారి మన తప్పిదం లేకున్నా నిందలూ, అనుమానాలు వస్తూంటాయి. అలాంటి వాటికి చోటివ్వకుండా బతకడం ముఖ్యం. ఇది కష్టసాధ్యమే కావచ్చు గాక. కానీ అలవరచుకోవడం అవసరం. సరస జీవనం గడపడం మానవుని మనుగడకు మంచిది. విరసవర్తనం తనకు తనతోటివారికి దుఃఖాన్ని కలిగిస్తుంది. విరసవర్తనాన్ని విడనాడడమే ముఖ్యం. ఈ మంచి లక్షణాలు కలిగినప్పుడే జీవితం సుఖమయమవుతుంది. అది ఒక వ్యక్తికి మాత్రమే కాదు. సమాజానికంతటికీ ఉపకరిస్తుంది. ఇలాగా అన్నమాచార్యులు నీతిని చక్కని తేట తెలుగు మాటలలో చెప్పి అందరికీ ప్రబోధిస్తున్నారు.

ప్రశ్నలు :

అ) మానవుని మనుగడకు ఎలాంటి జీవనం అవసరం ?

ఆ) సమాజంలో నేడు ధనం విషయంలో ఎలాంటి ఆలోచన ఉన్నది ?

ఇ) వేటిని విడనాడాలని అన్నమయ్య తెలిపాడు ?

ఈ) పై గద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**3. రామాయణం నుండి ఇచ్చిన కింది సంఘటనలను ఏయే కాండలకు చెందినవో వాక్యరూపంలో రాయండి. 8 మా.**

అ) శ్రీరామ వనవాస విషయంలో భరతుడు తల్లిని తప్పుబట్టాడు.

ఆ) రామ కథ వాల్మీకి మనస్సులో నాటుకపోయింది.

ఇ) శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులయ్యారు.

ఈ) శ్రీరాముడు యుద్ధరంగంలో బ్రహ్మాస్త్రంతో రావణునిని సంహరించారు.

## విభాగం - II

### II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (44 మార్కులు)

**ఈ కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 4 = 12**

4. జలియన్‌వాలా బాగ్ పాఠ్య కవి 'ఉమర్ ఆలీషా' గారి గురించి రాయండి.

5. 'నాటకం' ప్రక్రియను రాయండి.

6. 'భరతుడు' – పాత్ర స్వభావాన్ని వివరించండి.

**ఈ కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాల్లో జవాబులు రాయండి. 4 × 8 = 32**

7. ప్రకృతి సందేశం పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

**(లేదా)**

యుద్ధ విజేత పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

8. ఎల్లమ్మకు - రచయిత్రికి గల అనుబంధం గురించి రాయండి.

**(లేదా)**

జీవనిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో తల్లి పాత్రను వివరించండి.

9. రామాయణం ఆధారంగా శ్రీరాముని ఉత్తమ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

**(లేదా)**

సేతువు నిర్మాణం గురించి రాయండి.

10. విద్య, ఉద్యోగాల నిమిత్తం తమకు దూరంగా ఉంటున్న పిల్లల గురించి తల్లిదండ్రుల అభిప్రాయాన్ని ఆత్మకథగా రాయండి.

**(లేదా)**

మీ అభిరుచులేమిటి ? మీ చదువును, అభిరుచులను ప్రోత్సహించిన వారి గురించి రాయండి.

## విభాగం - III

### *III.* భాషాంశాలు (32 మార్కులు)

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

11. ఆ ఏనుగు నడుస్తున్న కొండా అన్నట్లున్నది.

(పై వాక్యంలో అలంకారాన్ని గుర్తించి, పేరు, లక్షణం రాయండి) 2 మా.

12. ఎంతయు వృద్ధులై తమకు నీ వొకరుండవ తెప్ప గాగ న(త్యం)

(గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి, పద్యం పేరు రాయండి) 2 మా.

13. అ) వాగ్గేయకారులలో అన్నమయ్య ఘనత ఎనలేనిది.

(గీత గీసిన పదానికి అర్థం రాయండి) 1 మా.

ఆ) రోగులకు భిషక్కులు చికిత్స చేసి ప్రాణం పోస్తారు.

(గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) వైద్యులు ఆ) రోగులు ఇ) ధనవంతులు ఈ) పిరికివారు

14. అ) రవి తామరలకు బంధువు.

(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి) 1 మా.

ఆ) రజని ధరణి అంతా కమ్ముకున్నది.

(గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) రాత్రి - పగలు ఆ) రాత్రి - మధ్యాహ్నం

ఇ) రేయి - రాత్రి ఈ) మధ్యాహ్నం - సాయంత్రం

15. అ) ఆమె కయితలు వినడానికి ఇష్టపడుతుంది.

(గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి.) 1 మా.

ఆ) ఆకాశంలో <u>పక్షి</u> ఎగురుతోంది.

(గీత గీసిన పదానికి సరైన వికృతి పదం గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) పక్క ఆ) పికము ఇ) పచ్చి ఈ) పక్కి

16. అ) <u>అర్థం</u> లేకుండా మాట్లాడరాదు.

(గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి) 1 మా.

ఆ) మంచి పనులకు ఎవరూ <u>అభ్యంతరం</u> చెప్పరు.

(గీత గీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) ఆటంకం - మధ్యస్థలం ఆ) ఆటంకం - బయట

ఇ) బయట - లోపల ఈ) బయట - తెర

17. అ) కుంభాకార <u>ముకురం</u> వాహనాలకు ఉపయోగం.

(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి) 1 మా.

ఆ) అడవికి రాజు <u>హర్యక్షం</u>

(గీత గీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) కపిల వర్ణము కలది (ఆవు)

ఆ) కుటిలముగా సాగి పోవునది (సర్పము)

ఇ) కపిల వర్ణము గల కన్నులు కలది (సింహం)

ఈ) బెదురు చూపులు కల కన్నులుకలది (జింక)

18. ప్రాణులన్నీ తమ పిల్లలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటాయి.

(వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి) 2 మా.

19. అగ్నికి ఆజ్యం పోయడం - ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. 2 మా.

**ఈ కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 14 X 1 = 14 మా.**

20. గురువుల <u>ఆశీర్వాదము</u> శిష్యులపై ఉంటుంది.

(గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి) 1 మా.

21. దీపము + ఉండగ - (సంధి పదాలను కలిపి రాయండి) 1 మా.

22. మునులు తమ తపశ్శక్తితో <u>సద్గతి</u>ని పొందుతారు.

(గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) జశ్త్వ సంధి ఆ) పుంప్వాదేశ సంధి ఇ) శ్చుత్వ సంధి ఈ) త్రిక సంధి

23. పాలకోవా <u>మృదుమధురం</u>గా ఉంది.

(గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి) 1 మా.

24. మా జట్టు ఆటలపోటీలో <u>అనూహ్యం</u>గా గెలుపొందింది.

(గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) రూపక సమాసం ఆ) నఞ్ తత్పురుష సమాసం

ఇ) ద్వంద్వ సమాసం ఈ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

25. సిత జాతికి నీతి యటంచునున్నదే

(ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) తెల్లవారికి నీతియన్నది లేదు ఆ) ఆంగ్లేయులకు నీతి తెలియదు

ఇ) తెల్లజాతి వారికి నీతి అనేది ఉన్నదా ఈ) తెల్లజాతి వారికి నీతి యనేదున్నదా

26. ఆలోచింప చేసే ప్రక్రియ నాటకం అని అందరూ భావించారు.

(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి) 1 మా.

27. కింది వాటిలో <u>అప్యర్థక</u> క్రియా పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1 మా.

అ) రాసినా ఆ) రాస్తూ ఇ) రాసి ఈ) రాస్తే

28. దొంగ పోలీసును చూశాడు. దొంగ పారిపోయాడు.

(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయండి) 1 మా.

29. ఐదేళ్ళ పాప గారడీ చేసింది.

(ఈ వాక్యానికి సరైన కర్మణి వాక్యాన్ని గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) ఐదేళ్ళ పాప చేత గారడీ చేయబడింది. ఆ) ఐదేళ్ళ పాపతో గారడీ చేయించారు.

ఇ) ఐదేళ్ళ పాప గారడీ చేయలేదు. ఈ) ఐదేళ్ళ పాప గారడీ చేస్తుంది.

30. "నేనింకా చిన్నపిల్లవాడిని" అని నాన్న అన్నాడు.

(పై ప్రత్యక్ష కథనాన్ని, పరోక్ష కథనంగా మార్చి రాయండి) 1 మా.

31. రేపు అందరూ బడికి రండి.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి) 1 మా.

32. అందరికీ మేలు కలుగుగాక.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించి విడిగా రాయండి) 1 మా.

అ) విధ్యర్థకం ఆ) ప్రశ్నార్థకం

ఇ) నిషేధార్థకం ఈ) ఆశీరర్థకం

33. అతడు అన్ని పద్యాలకు అర్థాలు చెప్పగలడు.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి) 1 మా.

- - - - -

# SLIP TESTS

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## నమూనా లఘు పరీక్ష - 1

సమయం : 40 ని॥ గరిష్ఠ మార్కులు : 20

**అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**1. కింద పరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 మా.**

జనని జనకుఁడు సద్గురుఁడ నలుఁ డాత్ముఁ
డనఁగ నియ్యేవురును నే గృహస్థుచేత
సుగతివాంఛఁ బ్రసాదితు లగుదు రట్టి
వాఁడ సూవె ధర్మాత్ముండు వసుధమీఁద.

ప్రశ్నలు :

అ) పుణ్యాన్ని కోరే గృహస్థుడు ఎవరెవరిని పూజించాలి ?

ఆ) ఎలాంటి గృహస్థుడు ధర్మాత్ముడు అవుతాడు ?

ఇ) గృహస్థుడు ఎంతమందిని పూజించి సంతోషపరచాలి ?

ఈ) పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**2.** 'కథానిక' - ప్రక్రియను రాయండి. **2 మా.**

**3.** 'బతుకు గంప' పాఠం ఆధారంగా ఎల్లమ్మ, రచయిత్రిల మధ్య చర్చను సంభాషణలో రూపంలో రాయండి.

**8 మా.**

**4.** అనుపమ మెట్టివారలకు నందదు ధర్మపథంబు ధాత్రిలో

(గురు లఘువులు గుర్తించి గణవిభజన చేసి పద్యం పేరు రాయండి.) **1 మా.**

**5. ధర్మవ్యాధుండు కౌశికునితో యిట్లనియె - సరైన ఆధునిక వచనాన్ని గుర్తించండి.** **1 మా.**

అ) ధర్మవ్యాధుండు ఇలా అన్నాడు కౌశికునితో.

ఆ) కౌశికునితో ధర్మవ్యాధుండు ఇట్లా అన్నాడు.

ఇ) ఇట్లా అన్నాడు కౌశికునితో ధర్మవ్యాధుండు.

ఈ) ధర్మవ్యాధుడు కౌశికునితో ఇలా అన్నాడు.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## నమూనా లఘు పరీక్ష - 2

**సమయం : 40 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**1. కింద పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 మా.**

ఒకరోజు ఎల్లమ్మ రాకపోతే ఏదో వెలితనిపించేది. అలాంటిది పది రోజులు కనిపించక పోయేసరికి ఏవేవో ఆలోచనలు మనసులో మెదిలాయి. ఏ పనీ చెయ్యాలని అనిపించలేదు. ఎల్లమ్మని గురించే ఆలోచిస్తూ కూర్చున్నాను. అంతలో ఎవరో తలుపు తట్టిన శబ్దం వినిపించింది. వెళ్లి తలుపు తీశాను. ఎదురుగా ఎల్లమ్మే వుంది. ఎప్పటిలా కనిపించడంలేదు. ఏడ్చి ఏడ్చి కళ్లు ఉబ్బినట్లున్నాయి. జుట్టంతా చిందరవందరగా ఉంది. ఎప్పుడు తినిందో! ఏమో! నిలబడ్డానికి కూడా ఓపిక లేనట్లుంది.

**ప్రశ్నలు :**

అ) పదిరోజుల నుండి కనిపించనిది ఎవరు ?

ఆ) ఎల్లమ్మ రాకపోతే ఎవరికి వెలితనిపించేది ?

ఇ) రచయిత్రికి ఎల్లమ్మ ఎలా కనిపించింది ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**2.** 'విశ్వామిత్రుడు' - పాత్ర స్వభావాన్ని రాయండి. **4 మా.**

**3.** 'ప్రత్యక్ష దైవాలు' పాఠం సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. **8 మా.**

**4.** కురుక్షేత్ర సంగ్రామంలో <u>రుధిరం</u> ఏరులై పారింది. **1 మా.**

(గీత గీసిన పదానికి సరైన అర్థం రాయండి.)

**5.** <u>పుత్రుడు</u> తల్లిదండ్రులను గౌరవించాలి. **1 మా.**

(గీత గీసిన పదానికి పర్యాయపదాలు రాయండి.)

**6.** జీవని చిత్రాలెన్నో గీసింది. జీవని ప్రథమ బహుమతి పొందింది. **1 మా.**

(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయండి.)

**7.** వైద్యుడు వైద్యం చేశాడు - సరైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి. **1 మా.**

అ) వైద్యం వైద్యుడు చేశాడు.

ఆ) వైద్యం చేశాడు వైద్యుడు.

ఇ) వైద్యుని చేత వైద్యం చేయడింది.

ఈ) చేయబడిన వైద్యం వైద్యునిది.

## BOARD OF SECONDARY EDUCATION,
## ANDHRA PRADESH


# SCHOOL EDUCATION DEPARTMENT

## SSC/OSSC/VOCATIONAL PUBLIC EXAMINATIONS
## MARCH 2026

# EXAMINATION TIME TABLE

| DATE & DAY | SUBJECT & PAPER | MAXIMUM MARKS | TIME | PAPER CODE |
|---|---|---|---|---|
| 16.03.2026 MONDAY | First Language (Group - A) | 100 | 09:30 AM to 12:45 PM | 01T & 02T,<br>01A & 02A,<br>01K & 02K,<br>01U & 02U,<br>01'O' & 02'O'<br>01H & 02H |
| | First Language Paper-I (Composite Course) | 70 | 09:30 AM to 12:45 PM | 03T , 03U |
| 18.03.2026 WEDNESDAY | Second Language | 100 | 09:30 AM to 12:45 PM | 09H, 09T, 11E |
| 20.03.2026 FRIDAY | English | 100 | 09:30 AM to 12:45 PM | 13E & 14E |
| 23.03.2026 MONDAY | Mathematics | 100 | 09:30 AM to 12:45 PM | 15E & 16E,<br>15T& 16T,<br>15A & 16A,<br>15K & 16K,<br>15U &16U,<br>15'O' & 16'O'<br>15H & 16H |
| 25.03.2026 WEDNESDAY | Physical Science | 50 | 09:30 AM to 11:30 AM | 19E, 19T, 19A, 19K, 19U, 19'O' and 19H |
| 28.03.2026 SATURDAY | Biological Science | 50 | 09:30 AM to 11:30 AM | 20E, 20T, 20A, 20K, 20U, 20'O', & 20H |
| 30.03.2026 MONDAY | Social Studies | 100 | 09:30 AM to 12:45 PM | 21E & 22E,<br>21T & 22T,<br>21A & 22A,<br>21K & 22K,<br>21U & 22U,<br>21'O'& 22 'O',<br>21H & 22H |
| 31.03.2026 TUESDAY | First Language Paper-II (Composite Course) | 30 | 09:30 AM to 11:15 AM | 04S, 05, 06 and 08H |
| | OSSC Main Language Paper-I (Sanskrit, Arabic, Persian) | 100 | 09:30 AM to 12:45 PM | 23, 25 & 27 |
| 01.04.2026 WEDNESDAY | OSSC Main Language Paper-II (Sanskrit, Arabic, Persian) | 100 | 09:30 AM to 12:45 PM | 24, 26 & 28 |
| | SSC Vocational Course (Theory) | 40<br>30 | 09:30 AM to 11:30 AM | 31 to 58<br>61 to 102 |
| | | | | |

# BOARD OF SECONDARY EDUCATION
Department of School Education



**DEPARTMENT OF SCHOOL EDUCATION**
Andhra Pradesh